VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704849

సంపుటి 26 సంచిక 217 | విజయవాడ 2—12—76 గురువారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

తప్పక చదవండి!
చరిత్ర నిర్మాతలైన ప్రజల జీవన ప్రవంతికి కవనఝరితో కళాయామచ్చి కదంతొక్కి పదంపాడిన
దాశరథి రంగాచార్య సంచలనాత్మక నవల
"జనపదం"
మొదటి భాగం: రు. 12/- రెండో భాగం: రు. 10/-
ప్రతులకు: సమయం గ బుక్ హౌస్
సుల్తాన్ బజార్ : : హైదరాబాద్-1
మనియార్డరుద్వారా రు. 22/- పంపినవారికి పోస్టేజి ఉచితం.

కట్టుబానిస వ్యవస్థ వికృత స్వరూపం

తలకు 20 పైసల జీవనంతో హరిజనుల దుస్థితి
రు. 270కి రు. 2880 లాభంపొందే యజమాని

(ఏ. పి. ఎ.)

న్యూఢిల్లీ, డిసెంబరు 1

వ్యవసాయక వ్యవస్థస్వరూపం, భూయాజమాన్యవద్దతి తీవ్రమైనదోపిడీపద్ధతులు భూస్వాముల అగ్రకులాధిక్యత, షెడ్యూలు కులాలు, తెగల బహీనమైన పరిస్థితి - కట్టు బానిస విధానానికి దారి తీస్తున్న ప్రధాన కారణాలని గత వారంలో ఢిల్లీలో కట్టుబానిస వ్యవస్థ నిర్మూలన చట్టం అమలుపై నాలుగురోజుల పాటు జరిగిన వర్క్‌షాపు స్థూలంగా అభిప్రాయ పడింది.

"పేదరికం, అతి తక్కువ వేతనాలు, అధిక రుణ భారం, గ్రామీకులకు ఆస్తి పాస్తుల లేమి. ఈ దురాచారానికి ఇతర కారణాలని" అధికారికంగా పేర్కొన్నారు. బానిసత్వం నుండి విముక్తి తదుపరి, ఆ వ్యవస్థాశీలురకు కేవలం తలదాచుకునేందుకు చోటు, తినబానా భూమి, మాత్రమే లభిస్తోందని, బానిసత్వంలో వుండగా వారు సాగుచేస్తున్న భూమిపై యాజమాన్య హక్కు కలిగించేందుకు చట్టంలో అవకాశం కల్పించ బడలేదని గమనించబడింది

ఎనిమిదిరాష్ట్రాలనుండి - ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ - 25 మంది అధికారులు, ప్రధానంగా జిల్లా కలెక్టర్‌లు పాల్గొన్న ఈ వర్క్‌షాపులో కట్టుబానిసత్వం లోని సాంఘిక, ఆర్థిక అంశాలను వివరంగా పరిశీలించారు.

ఇక్కడ సమర్పించబడిన కొన్ని పత్రాలు, కట్టు బానిసలు ఇప్పటికీ ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితి వెలుగులోకి తెచ్చాయి.

వెట్టి చాకిరీ

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామంలో సర్వే బృందం అధికారులకు, వెట్టిచాకిరీ చేస్తున్న హరిజనులకు జరిగిన సమావేశాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు.

"చీకటిలో అడుగులో అడుగు వేసుకుంటూ వారు వచ్చారు. ఇద్దరు, ముగ్గురుగా కలసి వచ్చారు. వారి గొంతులు గుసగుస లాడాయి. వారి కళ్ళలో భయం తొణికిస లాడుతోంది. ఎట్టకేలకు 30-40 మంది హరిజనులు మా చుట్టూ చేరారు. అందుకు కారణం లేకపోలేదు. ఇంతకు ముందు యిలాంటిదే ఒక సమావేశం జరిగితే, ఆ గ్రామ సర్పంచ్ భార్య "తీవ్ర పరిణామా లుంటాయని" వారిని హెచ్చరించిందట!

వారు ఆ సర్వే బృందానికి ఇలా చెప్పారు: రోజుకు 8.9 గంటలు పని చేస్తే ఒక రూపాయికి సరిపడా వేతనం ఇస్తారు." స్థానిక ఆచారం ప్రకారం, పని రోజుల్లో ఒక భోజనం—సంగటి పెడతారు. వారు పనిచేసేది పని పొలాల్లో నైనా పని భోజన మన్నది వారికి గగన కుసుమం.

ఈ వ్యవసాయ కార్మికులకు ఒక్కోసారి పరువుగా 24 రోజుల చొప్పున సంవత్సరంలో 3 దఫాలు పని లభిస్తుంది. అంటే ఒక్కొక్కరికి సుమారు రు. 120 అభిస్తుంది. వారికి వస్త్ర రూపంలో ఇతరత్రా ఇంకేమీ ఇవ్వరని చెప్పారు. దీంతోనే ఎలా బ్రతుకుతారయ్యా అని సర్వేబృందం నొక్కి నొక్కి ప్రశ్నిస్తే, సమీపంలోని అడవిలో పంట చెరకు ఏరుకొని మార్కెట్‌లో అమ్ముతామని ఎట్టకేలకు జంకుతూ చెప్పారు.

వారికాభయం వుండటం సహజమే. మరి అది రిజర్వు ఫారెస్టు. ఎప్పుడైనా ఎట్టు పడితే, ప్రానిక్యూషన్ తప్పించుకోవాలంటే పారెస్టు గార్డుకు

[మిగతా 6వ పేజీలో]

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ఎయిర్‌బస్ ప్రవేశపెట్టిన సందర్భంగా డిసెంబరు 1 న తంతి, తపాలా శాఖ విడుదల చేసిన రంగుల తపాలా బిళ్ల నమూనా.

మొదటి పంటకు నష్టం దృష్ట్యా 13 లక్షల ఎకరాల దాళ్వా పంటకు నీరు విడుదల

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు 3 లక్షల 60 వేల ఎకరాలకు నీరు : ప్రభుత్వ నిర్ణయం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, డిసెంబరు 1

తుపానువల్ల మొదటి పంటకు వచ్చిన తీవ్రనష్టంనుండి తట్టుకునేందుకు వరి రెండవ పంటకు వివిధ ప్రాజెక్టులక్రింద 13 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వర్షాలవల్ల నాగార్జున సాగర్ రిజర్వాయరులో నీటి పరిస్థితి మెరుగయిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు. ఈ పరిస్థితుల దృష్ట్యా రెండవ పంటకు కృష్ణా డెల్టాలో 3 లక్షల 60 వేల ఎకరాలకు నీరు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో సగం కృష్ణాజిల్లాకు, సగం గుంటూరుజిల్లాకు యిస్తారు. ఇదికాక సాగర్ ఎడమకాల్వా క్రింద నీటిపన్నగల మెట్టలో 1 లక్ష 50 వేల ఎకరాల్లో వరి వేయడానికి నీరుయివ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

సాగరి కుడికాల్వా క్రింద 60 వేల ఎకరాల పల్లం, మరో 50 వేల ఎకరాల నీటి పదుపాయంగల మెట్టలో వరి వేయడానికి నీరిస్తున్నారు.

గోదావరి డెల్టాకు సంబంధించి "కాకర్ అనకట్ట", నిర్మాణం పని సత్వరం సాగుతూంది. అందువల్ల పశ్చిమ డెల్టా సెంట్రల్ డెల్టాలలో రొటేషన్ పద్ధతిలో 3 లక్షల 80 వేల ఎకరాలకు కాక అదనంగా మరో 1 లక్ష 80 వేల ఎకరాలకు రెండవ పంటకు నీరివ్వడానికి వీలవుతుందని భావిస్తున్నారు.

తుంగభద్ర రిజర్వాయరులో నీరు తగినంత చేరింది. ఆ దృష్ట్యా తుంగభద్ర లోలెవెల్‌కాల్వా క్రింద 40 వేల ఎకరాలకునీటి సదుపాయం గల మెట్టకు నీరు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రధాన డెల్టాల క్రింద మాత్రమేగాక మధ్యతరహా, చిన్న తరహా నీటిప్రాజెక్టుల క్రింద కూడా వీలయినంత మేరకు నీటిని అందించి వరి రెండవపంటను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

చిన్న, పెద్ద నీటి ప్రాజెక్టు లన్నింటికీ వర్షాల వలన నీరు వచ్చింది. వీటి క్రింద 54 వేల ఎకరాల పల్లం, 1 లక్ష 16 వేల ఎకరాల నీటి సదుపాయంగల మెట్టలో పంట వీలువడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. దీనిద్వారా మొత్తం 1 లక్ష 70 వేల ఎకరాలలో రెండవ పంట వేయవచ్చునని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వివిధ జిల్లాలలో ఒక్కొక్క ప్రాజెక్టు క్రింద ఎంత మేరకు పంట వేయవచ్చు నన్నది జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారని ఆయన చెప్పారు.

అలాగే చిన్నతరహా ప్రాజెక్టుల క్రింద లభించే సత్యపు నీటి వివరాలను గురించి వెంటనే "తలాలింది" సేకరించాల్సిందిగా కలెక్టర్‌లకు ఆదేశించామని ముఖ్యమంత్రి తెలిపారు.

రెండవ పంటలో వీలైనంత హెచ్చు విస్తీర్ణంలో పంట వేయడానికి వీలుగా విత్తనాలు, ఎరువులు, యితర వరార్థాలనువెంటనే రైతులకు అందజేయవలసిందిగా వ్యవసాయశాఖను ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధానమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద రైతులు నీటిని సరఫరా చేసేందుకు విస్తరణాధికారుల బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

అదే సమయంలో వీటితోపాటు తగినంత పరపతి సౌకర్యాలను కూడా కలిగిస్తున్నారు. ఇలా మొత్తంపై 30 కోట్ల రూపాయలకు తగ్గకుండా సహకార బ్యాంకుల ద్వారా పరపతి కలిగిస్తామన్నారు.

రిజర్వు బ్యాంక్ కల్పించిన పరపతి హెచ్చింపు సౌకర్యాన్ని అందులో వినియోగిస్తామన్నారు.

వాణిజ్యపంటల సెస్సురద్దు

కమ్యూనిస్టు శాసన సభ్యులకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబర్ 1

ఇటీవల తుపాన్ వల్ల వాణిజ్య పంటలు నష్టపోయినచోట్ల వాణిజ్య పంటల సెస్సును రద్దుచేస్తామని కమ్యూనిస్టు శాసనసభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

నిన్న శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ మందపాటి నాగిరెడ్డి ముఖ్యమంత్రిని కలుసుకుని కోస్తా ఆంధ్ర ప్రాంతంలో తుపాన్ వల్ల జరిగిన నష్టాల్ని వివరించారు.

పంట నష్టమైన రైతుకు శిస్తుబకాయిలూ బ్యాంకులు తదితర సంస్థల అప్పులు వసూలు నిలుపుచేయాలనికూడ కమ్యూనిస్టు శాసన సభ్యులు విజ్ఞప్తి చేశారు. రెండవ పంటకు తగినంతగా పరపతి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

రైతాంగానికి సహాయపడేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులు, అనధికారులతో చర్చించే నిమిత్తం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బొక్కారావు కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలో పాటు విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించ నున్నారు ఈ విషయాన్ని నిన్న వ్యవసాయ మంత్రి కూడ కలుసుకున్న కమ్యూనిస్టు శాసన సభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

రేపు రెండవ తేదీన రాజమండ్రిలో ఉభయ గోదావరి జిల్లాల అధికారులతో, అనధికారులతో శ్రీ బొక్కారావు చర్చిస్తారు. నాలుగవతేదీ ఉదయం విజయవాడ, సాయంత్రం గుంటూరులో, ఆరవ తేదీ ఉదయం విశాఖపట్నం, సాయంత్రం శ్రీకాకుళం సమావేశాలలో పాల్గొంటారు.

కాబట్టి ఆయా జిల్లాల రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు తమ ప్రాంతానికి వాటిల్లిన నష్టాలను గురించిన వివరాలతోసహా యీ సమావేశంలో పాల్గొనవలసిందిగా కమ్యూనిస్టు శాసన సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులయిన శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ మందపాటినాగిరెడ్డిలు తెలియజేశారు.

సింగరేణి కార్మికులచే రు. 7 లక్షల విరాళం ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 1

రాష్ట్రంలో తుపానుతీవ్రత్వంవల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితిలో బాధితులకు సహాయం చేసే నిమిత్తం సింగరేణి బొగ్గు గనుల కార్మికులు ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయటానికి ముందే సింగరేణి కార్మికులు 7 లక్షల రూపాయల సొమ్మును ప్రకటించారు.

సింగరేణి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య ఈ విషయాన్ని ప్రకటించారు.

ఇందులో రు. 2 లక్షల మేరకు చెక్కును కార్మికుల తరఫున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ నేడు ముఖ్యమంత్రికి సమర్పించారు.

ప్రతికూల ధోరణులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ కార్యాచరణ

చండీఘర్‌లో ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు వెల్లడి

చండీఘర్, నవంబర్ 30

కాంగ్రెస్‌లో ఐక్యత, పోరాట విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ కొనసాగిస్తుంది కానీ ప్రతికూల ధోరణులకు వ్యతిరేకంగా పోరాటానికి పక్కాణింపు పెంచుతుంది.

గౌహతి సమావేశంలో ఎ.ఐ.సి.సి ఆమోదించిన విధాన తీర్మానాల దృష్ట్యా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు సోమవారం ఇక్కడ ఒక ప్రకటన చేశారు. మళ్ళీ తలఎత్తిన విదేశీ, అంతరంగిక అభివృద్ధి నిరోధకులు అధికార పార్టీలోని "కాకస్" (ముఠా) కుట్రలపై పోరాటం అత్యంత ప్రధానమైనదని అన్నారు.

రాజ్యాంగ నిర్ణాయక సభ ఏర్పాటు చేయాలనీ, రాజ్యాంగాన్ని తిరగరాయాలనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానే అధ్యక్ష తరహా పాలన తెచ్చిపెట్టాలనే ప్రతిపాదనలు అలాంటి విధానాలపై పోరాటావసరాన్ని సూచిస్తున్నాయి. అదే సమయంలో శ్రీమతి గాంధీ నాయకత్వాన గల కాంగ్రెసు అదుపాజ్ఞలు నిరోధించింది. కనుక అధికార పార్టీలో ఐక్యత కొనసాగించాలని తమ పార్టీ గుర్తించిందన్నారు.

భారత్ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద వ్యతిరేక, పలనవాద వ్యతిరేక, విదేశాంగ విధానాన్ని, సోషలిస్టు దేశాలతో స్నేహాన్ని తమ పార్టీ బలపరుస్తుందన్నారు. ప్రభుత్వరంగ అభివృద్ధి, ఫాసిస్టు వ్యతిరేక, అభివృద్ధి నిరోధక వ్యతిరేక ప్రజాతంత్ర కార్యక్రమాలను శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం చురుగ్గా అమలు చేస్తోంది. "కాంగ్రెసు, ఆ పార్టీ ప్రభుత్వ విభాగం ఈ కార్యక్రమాలను ఇంకా కట్టుబడి ఉంది. కనుక మా తోడ్పాటు కొనసాగుతుంది." అని పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు.

తెలవెనుక తతంగాలు

పత్రికా విలేకరులతో ఆయన గంటన్నర మాట్లాడారు.

రాజకీయాల్లో పాల్గొనడానికి, రాజకీయ వాయువులు కావడానికి ఎవరు సుముఖంగా ఉన్నప్పటికీ తమ పార్టీకి అభ్యంతరం లేదన్నారు. కానీ అది బహిరంగంగా, ప్రజాతంత్ర పద్ధతిలో జరగాలి. తెలవెనుక తతంగాలు జరిపేందుకు ఎవ్వరినీ అనుమతించబడరాదని చెప్పారు.

ప్రజా వ్యతిరేక విధానాలను నిరోధించడానికి తమపార్టీ త్వరలోనే ఉద్యమంప్రారంభించి, ప్రతికూలధోరణులకు ప్రధానంగా దేశ రాజకీయ జీవన ప్రవాహంలో వస్తున్న ఆ ధోరణులపై ప్రజా వత్తిడి తీసుకొస్తామన్నారు.

ప్రధాని విమర్శలు

ఫాసిస్టు, అభివృద్ధినిరోధక శక్తులపై ప్రభుత్వం అనుసరించే కొన్ని ప్రజా వ్యతిరేక విధానాలపై అధికారపార్టీలో జరుగుతున్న వ్యవహారాలపై ప్రధానమంత్రి విమ

(మిగతా 2 వ పేజీలో)

శరవేగంతో సాగుతున్న గోదావరి బ్యారేజ్ నిర్మాణం

శ్రీ దశరథరామిరెడ్డి వెల్లడి

రాజమండ్రి, డిసెంబరు 1

యంత్రాలు, మానవశక్తి వినియోగంతో గోదావరి ఆనకట్ట నిర్మాణం శరవేగంతో సాగుతోందని మొన్న గోదావరి ఆనకట్ట నిర్మాణాన్ని సందర్శించిన శాసనసభాపతి శ్రీ రేలంగి దశరథరామిరెడ్డి అన్నారు. పోలవరం ప్రాంతంలో నిర్మించబడే కాపర్ డామ్ దవళేశ్వరంవద్ద బ్యారేజ్ నిర్మాణం మరుగ్గాకొనసాగుతోందని ఆయన తెలిపారు.

శ్రీ దశరథరామిరెడ్డివెంట చీఫ్ ఇంజనీర్ శ్రీ కోకా సుబ్బారావు, సబ్‌కలెక్టర్ శ్రీ ఎ.కె. గోయెల్ పలువురుబ్యారేజ్ అధికారులున్నారు.

రాష్ట్రంనుండి పూర్తి వివరాలు అందితే కేంద్ర సహాయం

పార్లమెంటు సభ్యుల ప్రకటన

విజయవాడ, డిసెంబరు 1

తుపానుకు గురైన ప్రాంతాలలో యీ సంవత్సరం ఖరీఫ్ పంట కాలంలో శిస్తులను పూర్తిగా మాఫీ చేయాలని పార్లమెంటు సభ్యులు శ్రీ పెనిగళ్ళ సత్యనారాయణ, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ మేడూరి నాగేశ్వరరావులు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తుపానువల్ల అపార నష్టం జరిగిందన్నారు. నష్టాన్ని పరిశీలించిన తర్వాత ఆంధ్ర ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులందరూ డిసెంబరు 15 న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని పరిస్థితిని వివరించగలరన్నారు.

అధిక సాయానికై విజ్ఞప్తి చేస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి పూర్తి వివరాలు అందితే సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నదన్నారు. రాష్ట్రం వల్ల కేంద్రానికి సానుభూతి వున్నదన్నారు.

పశువుల దానా ప్రధాన సమస్యయని, సి. యస్. బి అర్. నిపుణులను రాబించి యిందుకు తగిన కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని కోరారు. (ఏ. పి.



గత శనివారం నాడు వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయానికి కేంద్ర మంత్రి శ్రీ నూరుల్ హసన్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం: కుడి నుండి వరుసగా శ్రీయుతులు పి. జగన్మోహనరెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్). సతీష్‌చంద్ర (యు. జి. సి. చైర్మన్). పి. వి. నరసింహారావు (మాజీ ముఖ్యమంత్రి). శ్రీమతి శకుంతలా భండారీ. గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారీ. నూరుల్‌హసన్. విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు. ప్రొఫెసర్ కె. వెంకట్రావుయ్య. (కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్). మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు

చెరకుధర నిర్ణయిస్తూ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 1

చెరకుకు ఈ క్రింది విధంగా కనీస ధరలు నిర్ణయిస్తూ ప్రభుత్వం జి. ఓ. జారీచేసింది.

కిర్లంపూడి రు. 8.80, యెలమంచిలి రు. 9.00, ఎస్. కోట్టాట్ రు. 9.10, తణుకు రు. 9.20, పాలకొల్లు రు. 9.00, వాడపల్లు రు. 10.10 ఏలూరు రు. 9.61, భీమవరం రు. 10.10, అనకాపల్లి రు. 9.70 కమిలాపాకల రు. 10.40, తాండవ రు. 10.10, సీతానగరం రు. 8.50, బొబ్బిలి రు 8.50, అమృతాలపల్లి రు. 9.30, ఉయ్యూరు రు. 10.40, చల్లపల్లి రు. 9.10 చిత్తూరు రు. 10.40, జహీరాబాద్ రు. 10.50, షుగర్‌సిటీ రు. 11.40, నిజామాబాద్ రు. 11.50.

వాణిజ్య సుంకం రిబేటు 1970 డిసెంబర్ 1 నుండి 1977 సెప్టెంబర్ 30 వరకు పొడిగించి పరకటించారు. రు. 4.21 పైసలు వుంటుంది. గతమిస్తే సంవత్సరం 31 నుండి రిబేటు పరుగున రు. 84.40 పైసలు రు. 12.60 పైసలు వుంది.

రైతు సంఘం డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 1

చెరకు రైతులు టన్నుకు 150 రూపాయల చొప్పున ధర నిర్ణయించి దానికొరకు రబాణా చార్జీలు, చెరకు కొట్టేందుకు అయ్యే ఖర్చు కూడ టన్నుకి 10 రూపాయలు చొప్పున అదనంగా యివ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రతినిధులు నిన్న సాయంత్రం జరిగిన త్రైపాక్షిక సమావేశంలో డిమాండ్ చేశారు.

పక్కిర ఫ్యాక్టరీల శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసప్ప అధ్యక్షతన జరిగిన యీ త్రైపాక్షిక సమావేశంలోకొన్ని ఫ్యాక్టరీల యజమానులు, రైతుసంఘాల ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

రైతుకు వివిధ ప్రైవేట్ ఫ్యాక్టరీలు చెల్లించవలసిన బకాయిలు చెయ్యవలసియున్నవి. డిసెంబర్ 15 న తేదీలోగా వాటిని మొత్తం చెల్లించేటట్లు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కూడ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. చల్లపల్లి ఫ్యాక్టరీ రు. 35 లక్షలు, దొన్పాలు, సీతానగరం ఫ్యాక్టరీలు రు. 60 లక్షలు, పిఠాపురం ఫ్యాక్టరీ లక్షలాది రూపాయలు బకాయిలు పడ్డట్టు వారు తెలిపారు.

చెరకు సరఫరాచేసే రైతులకు ఇబ్బందులు లేకుండా యిస్తున్నవిధంగా నెలకు 5 కిలోల దొన్పాలు లేదా చెరకు ప్రోత్సాహక చర్యలో భాగంగా యివ్వాలని వారు కోరారు.

ఫ్యాక్టరీలో యంత్రాలు చెడిపోయి లేదా విద్యుత్ పోయిన సందర్భాలలో చెరకులో వచ్చిన నష్టం, వాహనాలు ఫ్యాక్టరీ వెలుపల అనేక బ్యాంకులు ఎదుర్కొవలసి వస్తోంది. అందువల్ల అలాంటి సమయంలో వెంటనే చెరకును దించుకోవడానికి తగిన ఏర్పాటు చేయాలని కూడ కోరారు.

తుమ్మపాలెంలోని ఫ్యాక్టరీకి అనేక కారణాలవల్ల చెరకుసరఫరాచేయలేకపోయిన రైతు, మధ్య తరగతి రైతులకన్నా గల పెనాల్టీలను రద్దుచేయాలనికూడ కోరారు.

ఇన్పుట్ డిపాజిట్లు దున్నుకు అయిదు రూపాయలనుండి లాంఛన ప్రాయమయిన రేటుకి ఒక రూపాయి తగ్గించాలని కూడా కోరారు. బెల్లం తయారీకి సంబంధించి రైతుకు యివ్వబడ్డ కలగుంపడ తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం తరఫున శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కొడవటిగంటి గోవిందరావు, చెరకు ఉత్పత్తిదార్ల సంఘం తరఫున శ్రీ నారాయణరెడ్డి, శ్రీభావనారి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రైతులప్యాక్టరీ యజమానుల అభిప్రాయాలనుముఖ్యమంత్రికి తెలియచేస్తామని మంత్రి శ్రీ నరసప్ప హామీనిచ్చారు.

సుబ్రాసు క్రికెట్ బెట్స్
(వార్త 2 వ పేజీలో)

తాషన్ మార్కెట్ అధ్యక్షులుగా జెంకిన్స్

హేగ్, డిసెంబరు 1

యూరప్ కామన్ మార్కెట్ అధ్యక్షులుగా బ్రిటన్‌కు చెందిన రాయ్ జెంకిన్సును నియమించారు.

వచ్చే జనవరి 1 వ తేదీన ఆయన ఆ పదవి స్వీకరిస్తారు.

పశ్చిమబెంగాల్ శాసనసభచే ధృవీకరణ

కలకత్తా, డిసెంబరు 1

పశ్చిమబెంగాల్ శాసనసభ రాజ్యాంగం 44 వ సవరణ బిల్లును నిన్న ధృవీకరించింది.

తుపాను, వరద బాధితుల సహాయానికై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

రాష్ట్రంలో తుపాను, వరదబాధిత ఏర్పడ్డ దీనత్వకర పరిస్థితిలో సహాయక చర్యలకై విరాళాలివ్వవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడొక ప్రకటనలోవిజ్ఞప్తి చేశారు.

ఆయన ప్రకటన క్రింది విధంగా వుంది:

ఇటీవల మన రాష్ట్రంలో వరుసగా సంభవించిన తుపానులు, వరదలవల్ల ఎన్నడూ లేనటువంటి దీనత్వకరమైన పరిస్థితి ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఏకముఖంగా జిల్లాలు తీవ్రంగా తుపాను వరదలకు గురయ్యాయి నెల్లూరునుండి తూర్పు గోదావరిజిల్లావరకూ మొత్తం కోస్తా ప్రాంతం చిత్తూరు జిల్లాలకు తీవ్రమైన నష్టం సంభవించింది.

తుపాను బాధితులకు సహాయానికై ప్రస్తుతం ప్రభుత్వం సాధ్యమైన చర్యల నన్నింటిని తీసుకుంటోంది. తుపానువల్ల ఏర్పడ్డ కష్టాలను తొలగించడంలో తమ దృఢమైన సహకారాన్ని తోడ్పాటును యివ్వవలసిందిగా వ్యక్తులకు, పౌరసైనీలకు, కంపెనీలకు, అసదికార ఏజన్సీలకు, సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ మహత్తర కర్తవ్యానికి చిత్తశుద్ధిగా తాము చేయగలిగిం దెంతైనా చేయవలసిందిగా ప్రతి ఒక్కరినీ, అందరినీ నేను కోరుచున్నాను. విరాళాలను రెవిన్యూశాఖ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, సచివాలయం, హైదరాబాద్‌కు పంపవచ్చు. ముఖ్యమంత్రిలక్కౌంట్ రిలీఫ్‌ఫండ్‌కు చెల్లించేలా అన్నిచెక్కులను పంపవచ్చు. స్వచ్ఛందంగా యిచ్చే బహూమతులు, పండు లు. బట్టలు యితర వస్తువులను కూడా రెవిన్యూశాఖ కార్యదర్శికి లేదా నేరుగా జిల్లా కలెక్టరుకు పంపవచ్చు.

వై. ఎస్. రాజారెడ్డి

ఇంతవరకూ ఈ క్రింది విరాళాలందాయి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికులు	రు. 2,00,000.00
పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్	రు. 34,743.20
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ హైదరాబాద్ ప్రాంతీయ మేనేజర్	రు. 25,000.00
ఎర్.వి.ఆర్. భారతీస్, మద్రాసు	రు. 10,116.00
కస్తూరి అండ్ సన్స్, మద్రాసు	రు. 10,000.00
ఆంధ్ర జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్	రు. 1,116.00
ఆంధ్ర అసోసియేషన్, పాలిమార్, షార	రు. 516.00

విశాలాంధ్ర

1976 డిసెంబరు 2 గురువారం

రొడీషియా పై జెనీవా మహాసభలో చర్చల సరళి

రొడీషియాలో అత్యధికుల పాలనకు యిన్నాళ్ళు మోకాలొడ్డుతూ యీ జన్మలో ఆ పని జరగదని బింకాలు పలికిన శ్వేతజాతి దురహంకార ప్రభుత్వ ప్రధాని ఇయాన్ స్మిత్ వచ్చే రెండు సంవత్సరాల్లో అక్కడ మెజారిటీ పాలనకు ఏర్పాట్లు చేస్తామని ఆంగ్లో - అమెరికన్ పథకంలో భాగంగా ప్రకటించారు. తర్వాత జెనీవాలో రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. 1977 డిసెంబరు లోపల అంటే 12 మాసాలలో జింబాబ్వే ప్రజలకు స్వాతంత్ర్యం ప్రకటించాలని మెజారిటీ ప్రజల ప్రభుత్వ స్థాపనా క్రమం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వస్తున్న జింబాబ్వే జాతీయ నాయకులు జెనీవా మహాసభకు అధ్యక్షత వహిస్తున్న బ్రిటిష్ ప్రతినిధి ఐవర్ రిచర్డు విజ్ఞప్తి మేరకు స్వాతంత్ర్య ప్రకటన తేదీని 1978 మార్చి వరకు పొడిగించడానికి అంగీకరించారు తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి తీసుకోవలసిన చర్యల దృష్ట్యా జాతీయ నాయకులు కొంత వాస్తవ వైఖరిని ప్రదర్శించి స్తంభించిపోయిన జెనీవా మహాసభ చర్చలు పునరుద్ధరించడానికి అవకాశం కల్పించడం హర్షణీయమైన అంశం.

ఇకపోతే తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుపై ఇయాన్ స్మిత్ పెట్టిన మెలికలు అన్నిన్ని కాదు. అల్పసంఖ్యాక శ్వేత జాతీయుల పట్టు యింకా కొనసాగాలన్న దుర్బుద్ధితో తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ, పోలీసు శాఖలు తమకే ఉండాలన్న గొంతెమ్మ కోర్కెతో సహా అనేక హిరణ్యాక్ష వరాలు కోరాడు. కాసీ జాతీయ నాయకులు ఇయాన్ స్మిత్ ప్రతిపాదనలోని ఆంతర్యాన్ని, దుష్టబుద్ధిని గమనించారు. స్వాతంత్ర్య పోరాట యోధులపై దారుణ కాండను కొనసాగిస్తూనే జెనీవా చర్చల్లో బేరసారాలు చేయడానికీ, తమ విపరీత బుద్ధి ద్వారా జెనీవా చర్చలను భగ్నం చేయడానికీ ప్రాతిపదికలు ఏర్పాటుచేసే యీ ప్రతిపాదనలను అంగీకరించేది లేదని స్వేచ్ఛా స్వాతంత్ర్య వాతావరణంలో వయోజన ఓటింగ్ ఆధారంగా ప్రధాని, ప్రభుత్వ ఎన్నిక జరగాలని జాతీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పైగా ఇయాన్ స్మిత్ మంత్రివరంలో కరుడుగట్టిన కొంత మంది జెనీవా చర్చలను తూట్లు పొడవాలని ప్రయత్నిస్తున్నారు కూడా. జెనీవా చర్చలు విఫలమైనాయన్న నాకుతో అమెరికా తదితర పెట్టుబడిదారీ దేశాలనుండి పెద్దఎత్తున యింకా ఆయుధాలు సేకరించే యత్నంకూడా జరుగుతున్న విషయం అందరు ఎరిగిందే. పైగా అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ కూడా యిదే పద్ధతిలో అభయ హస్తం యిచ్చాడని స్వయంగా స్మిత్ ప్రకటించాడు. రొడీషియా సహాయం పేరుతో కోట్లాది డాలర్లతో ఒక పథకాన్ని రూపొందించిన సయా నలసవాద పెట్టుబడిదారీ దేశాల కుట్ర వెనుక అసలు రహస్యం కూడా యిదేనేమో చూడవలసివుంది.

రొడీషియాలో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న దురుద్దేశ్యంతోనే అమెరికా, బ్రిటన్‌లు వున్నాయని తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ, పోలీసుశాఖలను శ్వేతజాతివారికి కట్టబెట్టే యత్నం యిందులో భాగమేనని జింబాబ్వే దేశభక్తియుత సంఘటన నాయకులు రాబర్ట్ ముగాబే, జోషువా ఎన్ కోమాలు యిటీవల స్పష్టీకరించారు. ఇదివరకే స్మిత్ కొందరు "తెనాలీ" గిరిజన నాయకులకు ప్రభుత్వంలో స్థానం యివ్వడాన్ని చూస్తే యీ కుట్రలు తేటతెల్లమవుతాయి.

ఏమైనా 'అంతర్యుద్ధాన్ని' నివారించి స్వాతంత్ర్య ప్రదాన క్రమాన్ని శాంతియుతంగా అమలుపరిచడానికి జాతీయ నాయకులు అన్ని వేళలా సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు. జెనీవా చర్చలు కొనసాగించాలన్న వారి అభిప్రాయమే యిందుకు నిదర్శనం. కాసీ యీ క్రమానికి అవరోధాలు సృష్టించి అడుగడుగునా అడ్డం పడుతూంటే శాంతియుతమైన అవకాశాలను ఎదురుకొడుతుంటే కాగల కార్యం గంధర్వులే చేసారన్న విషయం అటు అమెరికా, బ్రిటన్‌లు, యిటు శ్వేత జాతి మైనారిటీ ప్రభుత్వ ప్రధాని స్మిత్ తెలుసుకోవడం మంచిది.

అంజనేపల్లిలో మార్క్సిస్టు పార్టీకి రాజీనామాలు

హైదరాబాదు, డిసెంబరు 1

మిర్యాలగూడ తాలూకా అంజనేపల్లి మార్క్సిస్టు పార్టీ సభ్యులు నాయకుడితోసహా 13మంది మార్క్సిస్టు పార్టీలో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నారు.

అంజనేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కందుకూరి రామరెడ్డి అధ్యక్షతన గత శుక్రవారం నాడు అంజనేపల్లిలో సమావేశమై పై నిర్ణయాన్ని ప్రకటించారు.

కొత్త పరిణామాలతో ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో మార్క్సిస్టు పార్టీ అవరణ ఎలాంటి ఫలితాలను ఇవ్వలేక పోతున్నది. అభివృద్ధి నిరోధక శక్తులుగానికి యిలా ప్రజల ప్రత్యేక సమస్యల పరిష్కారానికి చర్యలను చేపట్టు హామీలయ్యారు.

రాయలసీమలో తీవ్రదుర్భిక్ష పరిస్థితుల నివారణకు చర్యలు

ముఖ్యమంత్రికి రైతుసంఘ ప్రతినిధివర్గం విజ్ఞాపన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 1

రాయలసీమలో ఏర్పడిన తీవ్రదుర్భిక్ష పరిస్థితుల నివారణకై చేపట్టాల్సిన సహాయక చర్యలను వివరించడానికి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధివర్గ మొకటి నిన్నముఖ్యమంత్రిని కలుసుకుంది.

ప్రత్యేకంగా అనంతపూర్ జిల్లా, కడప జిల్లాలోని పశ్చిమ తాలూకాలు, కర్నూలు జిల్లా కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలలో ఏర్పడిన తీవ్ర పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రతినిధి వర్గంలో కడప, కర్నూలు, అనంతపూర్ జిల్లాల రైతుసంఘం అధ్యక్షులు శ్రీ జె వెంకట్రామిరెడ్డి, వై. స్వామిరెడ్డి, బి. సదాశివప్పలరోపాలు ప్రదేశ్ రైతుసంఘ నాయకులు శ్రీ పి. వి. కృష్ణారావు (యం. ఎల్. సి.) పి. ఈశ్వరరెడ్డి (యం. పి.) శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ పూల సుబ్బయ్యలున్నారు.

ప్రతినిధివర్గం పరిస్థితులను వివరిస్తూ ఒక మెమొరాండం కూడా ముఖ్యమంత్రికి అందజేసింది.

వ్యవసాయ కార్మికులకు పేద ప్రజలకు తినడానికి కడుపు నిండా పనులు కల్పించడానికి పులివెందుల, మైదుకూరు ప్రాజెక్టుల డిస్ట్రిబ్యూషన్ కాలువల పనులను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

విద్యార్థుల చదువు కొనసాగింపుకు, అవసరమైన సహాయక చర్యలను, వృద్ధాప్య పింఛనులను ఉదారంగా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

కృష్ణ నీటిని రాయలసీమకు మళ్ళింపు పనులు వచ్చే మూడు మాసాలలో పూర్తి అవుతాయని శ్రీ వెంగళరావు ప్రతినిధివర్గానికి పిల్లడించారు.

రాయలసీమ కరువు పరిస్థితి గూర్చి కేంద్రానికి వివరంగా తెలియజేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ రాజేశ్వరరావు

(1 వ పేజీ తరువాయి)

కృషి అర్థం చేసుకోవచ్చు. కాసీ అత్యవసర పరిస్థితి 20 అంశాల కార్యక్రమాలను బలపరుస్తూ ప్రకటిత విధానాల అమలుకు అత్యంతశక్తిగల పార్టీలూ సంస్థలపైకూడా చేసిన కమర్సు మాత్రం అర్థం కాదన్నారు.

జాతీయ అంతర్జాతీయ రంగాల్లో అతి ముఖ్యమైన పరిణామాల పూర్వరంగంలో ఎ. ఐ. సి. సి గౌహతి సమావేశం జరిగింది. ఎ ఐ సి.సి. ఆమోదించిన తీర్మానాల్లో ప్రజల తోడ్పాటు పొందగలిగేవి చాలా ఉన్నాయి. కానీ ఆర్థికవ్యవస్థపై తీర్మానం దేశ సమస్యలకు తగిన పరిష్కారం యివ్వడంలో విఫలమయిందని స్పష్టం చేశారు.

అత్యవసర పరిస్థితి సాధించిన ముఖ్యమైన విజయాలలో ధరల సుస్థిరత ఒకటి. కానీ ఈ అరు నెలల్లో ధరలు 12 శాతం పెరగడంతో ఈ విజయం కూడా అంతర్థానమయింది. మళ్ళీ ఉత్పత్తి పెంచే పేరిట గుత్తపెట్టుబడిదార్లకు మినహాయింపు లిచ్చే ప్రభుత్వ కిరానమొచ్చింది. అటు కార్మికులు రైతులు, సమాజంలో ఇతరవర్గాలపై భారం పడింది. ప్రభుత్వం అనుసరించే ఈ విధానము చూసిన గుత్త పెట్టుబడిదార్లు బ్లాక్, మార్కెటీర్లకు నిబ్బరం వచ్చింది. ప్రజా వినియోగ వస్తువులధరలు వారు పెంచేస్తున్నారు. అందునా పండలు క్రమాన్మించంగా వచ్చిన తరుణంలో యిది జరుగుతోంది అని అన్నారు.

దగాపడ్డ రైతులు

గుత్తపెట్టుబడిదార్లు బోకు వ్యాపారులూ మార్కెట్ లావాదేవీల్లో రైతాంగాన్ని దగా చేశారు. ఆహార ధాన్యాలు, వేరుశనగ, పత్తి, జనుము, ఇతర నగదుపంట ధరలను వంట నూనెయంతో బాగా తగ్గించేశారు. తర్వాత విక్రయదారులను లూటీచేయడానికి ధరలు పెంచేశారు. ఈ ఏడాది ఉత్పత్తులధర మద్దతు ధర కంటే బాగా తగ్గిపోయింది.

అటవీధరగా బోనస్ విషయంలో కార్మికులను మోసగించారు. దీన్ని ఎ. ఐ. సి.సి.లో ఐ.ఎన్.టి.యు. సి. నాయకుడుభగవతిహాజరు నిరసించారు. బోనసను ఉత్పత్తికి, ఉత్పాదకతకూ సంబంధించాలనీ, లాభాలు వచ్చే ఫ్యాక్టరీలు కనీస బోనస్ యిచ్చేవిధంగా చట్టాన్ని ఒత్తిడి చేయాలనీ వారు ప్రతిపాదించారు. అక్రమ లాకౌట్లు, లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్ ద్వారా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే యజమానుల చర్యలను నివారించడానికి వాడుకొన్న ప్రతిపాదనలు చేశారని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

మనదేశ స్వావలంబనకూ, స్వాతంత్ర్యానికీ నూరో పెద్ద ముప్పు బహుళజాతి కంపెనీలనుండి వస్తోంది. ఈ కంపెనీలు గుత్త పెట్టుబడిదార్లతో సహకార ఒప్పందాలు చేసుకుంటున్నాయి

జాతీయకరణ

మన రక్షణనూ, ఆర్థిక వ్యవస్థనూ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను ఎ ఐ సి.సి. గుర్తించకపోవడం దురదృష్టకరం. కనీసం ఇప్పుడైనా ఈ సమస్యలపట్ల కాంగ్రెస్ నాయకత్వం, ప్రభుత్వం శ్రద్ధ చూపగలవని ఆశిస్తున్నాం. కార్మికులు, రైతాంగం, వినియోగదార్ల ప్రయోజనాల రక్షణకు వత్తిడి, జనుము, పక్కెర పరిశ్రమలు, అహార ధాన్యాల బోకు వ్యాపారం జాతీయం చేయడమే ఏకైక మార్గమని ద్యోతకం నమ్ముతున్నాం అని శ్రీ రాజేశ్వరరావు స్పష్టం చేశారు.

మార్క్సిస్టుపార్టీతో సంబంధాలు

సమీప భవిష్యత్తులో రెండు పార్టీల మధ్య సంయుక్త కార్యాచరణకు అవకాశం లేకపోయినప్పటికీ, మార్క్సిస్టుపార్టీతోఅన్ని స్థాయిలోనూ తమ పార్టీ సంబంధాలను పట్టుకొని వున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సంత్రి రాజేశ్వరరావు తెలియ జేశారు.

రెండు పార్టీలు ఒకే అభిప్రాయాన్ని కలిగివున్న దోనస్, దరల పెరుగుదల వంటి సమస్యలపై స్థానిక స్థాయిలో రెండు పార్టీలు సంయుక్త కార్యాచరణను నిర్వహించవచ్చునని ఆయన అన్నారు.

రెండు పార్టీల రాజకీయ వైఖరులలో మార్పు లేకుండా సంయుక్త కార్యాచరణ సాధ్యపడుతుందన్న మార్క్సిస్టుపార్టీ అభిప్రాయాన్ని తిరస్కరిస్తూ, యిది అవాస్తవికమైనదని అన్నాడు.

ఇయం యస్ నంబూద్రిపాద్ తదితరులతో నేను, జ్యోతిబాసుతో మాట్లాడిస్తూ చర్చలు జరిపాము, చర్చల వలన పెద్ద ప్రయోజనం కనబడలేదని అన్నారు

వారితో సంబంధాలను కొనసాగిస్తాము. వాస్తవాలను వారిచే గుర్తింప జేసేందుకు ప్రయత్నిస్తామని ఆయనన్నారు.

చర్చల సందర్భంగా మార్క్సిస్టుపార్టీ నాయకులకు మూడు ప్రశ్నలు చేయటం జరిగింది. సామ్రాజ్యవాదుల, దేశం లోపల, వెలుపల గల అభివృద్ధి నిరోధకుల, అధికార పార్టీలోని శత్రు శిబిరాలనుండి ప్రమాదాన్ని మీరు గమనించారా? ఈ ప్రమాదాన్ని వంటిగా ఎదుర్కోగలరూ? ఈ ప్రమాదాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అధికార పార్టీలోని ప్రగతిశీల, దేశభక్తియుత శక్తులను ఎంతమేర కలుపుకు రాగలరూ? అనే ప్రశ్నలను వేసినట్లుగా ఆయన తెలిపారు.

నెల్లూరుజిల్లాలో మృతుల సంఖ్య 51 కి చేరిక

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, డిసెంబరు 1

ఇటీవల నెల్లూరుజిల్లాలో సంభవించిన తుఫాను వీభత్సంలో యిప్పటివరకు మరణించిన వారి సంఖ్య 45 నుండి 51 కి చేరింది.

వల్లకాలువ దాటుకుంటగా యిద్దరు మరణించారు.

గూడూరు, మద్రాసు మధ్య రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించారు. జిల్లా కలక్టర్ శ్రీ సి. అర్జునరావు కలెక్టర్ల సమావేశంలో పాల్గొనడానికగాను హైదరాబాదు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగాతుఫానుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను గురించి చర్చిస్తారు.

వెంకటగిరి, సూళ్ళూరుపేట, గూడూరు పట్టణాల్లో దబ్బు పంపిణీ చేయడం, తదితర సహాయ కార్యక్రమాలు పూర్తిచేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఇతర ప్రాంతాలలో సహాయక కార్యక్రమాలు ఒకటి, రెండురోజుల్లో పూర్తవుతాయన్నారు.

తుఫానుకు గురైనప్రాంతాలలో అంటురోగాలు ప్రబలకుండా నివారక చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, వరదవల్ల అనేక పశువులు మరణించినట్లు ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మామూలు కార్యక్రమం రద్దయింది.

అమలాపురం తాలూకాలో మంత్రి నారాయణస్వామి పర్యటన

అమలాపురం, డిసెంబరు 1

అమలాపురం తాలూకాలో ఇటీవలి తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించే నిమిత్తం అటవీపరిశ్రమల మంత్రి శ్రీ నారాయణ స్వామి నేడిక్కడికి వచ్చారు.

ఈ సందర్భంగా యిక్కడి కుడూరి డ్రైన్ ఏరియాలో వేలాది ఎకరాలు నీటిలో మునిగిపోయి వుండటాన్ని అయన చూచారు. దాదాపు 200 మంది రైతులు తమ దుర్భర పరిస్థితులను మంత్రికి తెలియజేశారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం, తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ ధనరాజు తదితరులు మంత్రిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఇళ్ళు కోల్పోయిన ప్రతివారికి తక్షణమే 200 నగదు రుణాలు యివ్వాలని, రెండవ పంట నిమిత్తం వ్యవసాయ బడ్డు లకుగాను వారికి రుణ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

ఈ విషయంలో తనకు సాధ్యమైనంత సాయం చేస్తానని మంత్రి హామీ యిచ్చారు.

అనంతరం భట్నవల్లి, ముమ్మిడివరం ప్రాంతాలను ఆయన సందర్శించారు.

భారత్‌చే 5 వికెట్లకు 201 పరుగులు

140 పరుగులకే న్యూజిలాండ్ ఆలౌట్

మద్రాసు, డిసెంబరు 1

మద్రాసులో జరుగుతున్న క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో నేడు ఐదవ రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

అంతకుముందు న్యూజిలాండ్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌తో 140 పరుగులకే ఆలౌట్ అయింది.

దీంతో భారత్ 349 పరుగుల ఆధిక్యతలో వుంది. రేపు ఆట చివరి రోజు.

లంచ్ విరామ సమయానికి వికెట్ నష్టపోకుండా 17 పరుగులు చేసిన భారత జట్టు లంచ్ తరువాత మొదటి గంటలో 51 పరుగులు చేసి గైక్వాడ్ వికెట్‌ను కోల్పోయింది. టీ విరామ సమయం తరువాత అమర్‌నాథ్ 59 పరుగులుచేసి భారత స్కోరు 142 పరుగులు వుండగా ఔటయ్యాడు.

రెండవ గంటలో 56 పరుగులు చేసిన గవాస్కర్, విశ్వనాథ్ వికెట్‌లను కోల్పోయింది. గవాస్కర్ 49 పరుగులు, విశ్వనాథ్ 17 పరుగులు చేశారు.

ఆఖరి క్షణంలో మంకడ్ 21 పరుగులతో ఔటయ్యాడు. ఎదెల్ 40 పరుగులతో ఆడుతున్నాడు.

మిగిన పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి లక్ష్యంతో త్వరితంగా పరుగులు చేయడానికి భారత్ ప్రయత్నించింది. రెండు ఉదయమే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయవచ్చు.

మొదటి వికెట్ 33 పరుగుల వద్ద, రెండవ వికెట్ 86 పరుగుల వద్ద, మూడవ వికెట్ 118 పరుగుల వద్ద 4వ వికెట్ 142 పరుగులవద్ద, 5వ వికెట్ 201 పరుగులవద్ద పడిపోయాయి.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్

నిన్నటి ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసిన న్యూజిలాండ్ నేడు భారత స్పిన్ బౌలర్లు బేడి, చంద్రశేఖర్‌ల ధాటికి నిలువలేకపోయింది.

న్యూజిలాండ్ స్కోరు 91 పరుగులు వుండగా చంద్రశేఖర్ బౌలింగ్‌లో కిర్మాణి క్యాచ్ చేయగా టర్నర్ 37 పరుగులుచేసి ఔటయ్యాడు. ఆ తరువాత బేడిబౌలింగ్ ఒక సిక్సర్‌కొట్టి ప్రేక్షకుల కరతాళధ్వనులు ముగియగ ముందే బౌన్సర్ 40 పరుగులుచేసి న్యూజిలాండ్ స్కోరు 99 వుండగా ఔటయ్యాడు. ఆ తరువాత న్యూజిలాండ్ జట్టు వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది.

బేడి 16.4 ఓవర్లుచేసి 48 పరుగులు ఇచ్చి 5 వికెట్లను తీసుకున్నాడు. ఇందులో వాలుగు మైడెన్ ఓవర్లు వున్నాయి. చంద్రశేఖర్ 16 ఓవర్లు బౌలింగ్ చేసి 28 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసుకున్నాడు. ఇందులో 5 మైడెన్ ఓవర్లు వున్నాయి.

వికెట్ల వివరం 1/17, 2/37, 3/91, 4/99, 5/101, 6/103, 7/133, 8/13 , 9/136.

లంచ్ విరామ సమయానికి 35 నిముషాల ముందుగా న్యూజిలాండ్ జట్టు ఆలౌట్ అయింది.

చైనా పార్లమెంటు ఉపాధ్యక్షులుగా చౌ ఎన్ లై భార్య

పీకింగ్, డిసెంబరు 1

ఛైర్మన్ హువా మరణానంతరం ప్రధానమంత్రిగా చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (పార్లమెంటు) స్థాయి సంఘ సమావేశం నిన్న పెకింగ్‌లో ప్రారంభమయింది.

కీ॥ శే॥ చౌ ఎన్ లై భార్య శ్రీమతి టెంగ్ ఇంగ్-చావోను పార్లమెంటు ఉపాధ్యక్షురాలిగా నియమించాలని ఛైర్మన్ హువాకోఫెంగ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించిందని సిన్హువా వార్తా సంస్థ తెలిపింది.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభమయిన ఈ సమావేశానికి శ్రీమతి సూంగ్ చింగ్‌లింగ్ (కీ॥ శే॥ సన్ యట్ సేన్ భార్య) అధ్యక్షత వహించారు.

రక్షణమంత్రి ఏ చీన్-ఇంగ్, పెకింగ్ మేయర్, పార్లమెంటు ఉపాధ్యక్షుడైన సువాంపే హాజరయారు.

ఛైర్మన్‌గా హువా నియామకం,నలుగురి ముఠా తొలగింపును హర్షిస్తూపూర్వ ప్రసంగించారు.

"నియామకాలు, తొలగింపులు" కూడా ఎజెండాలో ఉన్నాయని సిన్హువా పేర్కొంది. కానీ వివరాలు తెలియవు.

స్థాయీ సంఘం ఎన్ని రోజులు సమావేశమవుతుందో, ముఖ్యమైన నాయకత్వ స్థానాలకు నియామకాలు జరగనున్నాయో లేదో తెలుపలేదు.

సమావేశంలో ఛైర్మన్ హువా ఇలా అన్నారు. "ప్రస్తుతనేషనల్ పీపుల్స్‌కాంగ్రెస్ సమావేశంలో స్థాయీ సంఘ ఉపాధ్యక్షవదవికి కామ్రేడ్ టెంగ్ ఇంగ్-చావో నామినేషన్‌ను చర్చకై స్థాయీ సంఘం ముందుంచడానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ తరపున నేను కూడా సంతోషిస్తున్నాను. దీనిని (నామినేషన్‌ను) మావో ఆయన మరణానికి ముందు ఆమోదించాడు"

అంతర్జాతీయజూట్ సంస్థ ఏర్పాటుకుఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

జనవనార ఉత్పత్తి, ఎగుమతిచేసే దేశాల ప్రయోజనాల రక్షణకు రూపొందించబడే అంతర్జాతీయ జనవనార సంస్థ ఏర్పాటు విషయంలో భారత, బంగ్లాదేశ్, నేపాలీలు తమ విభేదాలను పరిష్కరించుకొన్నాయి.

వాణిజ్య మండలి సమావేశంలో ఈ వార్తను ప్రభుత్వం తరపున తెలియచేయబడింది.

విదేశీ మార్కెట్‌లో జూట్ పరిశ్రమ క్షీణదశను ఎదుర్కొంటున్న సమయంలో అనందదాయకమైన ఈ వార్త వెలువడింది.

మధ్యప్రదేశ్‌లో రిటైరైన శాసన సభ్యులకు పెన్షన్

భోపాల్, డిసెంబరు 1

రిటైరైన మధ్యప్రదేశ్ శాసనసభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించబడింది.

ఈ మేరకు బిల్లును నిన్న శాసనసభ ఎలాంటి చర్చా లేకుండా ఆమోదించింది.

5 సంవత్సరాలు పదవిలోవుండి రిటైరైన శాసనసభ్యునికి నెలకు రు. 300 లభిస్తుంది.

మహారాష్ట్రలో

5 సంవత్సరాలు, అంతకు మించి లెజిస్లేటర్‌గా వున్నవారికి పెన్షన్ సదుపాయంకల్పిస్తూ మహారాష్ట్ర శాసన సభలో బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది

ఈ బిల్లులపై రిటైరైన లెజిస్లేటర్లకు నెలకు రు. 250 పెన్షన్‌లభిస్తుంది. 5 సంవత్సరాల పైబడి అదనంగా ప్రతి సంవత్సరానికి రు. 50 చొప్పున, పెన్షన్ గరిష్ట పరిమితి రు. 500 లుగా ఈ బిల్లులో పేర్కొన్నారు.

భారత, అమెరికాల మధ్య మైత్రీ, సహకార సంబంధాలు

అమెరికా ప్రజల వాంఛ అదేనని ఫోర్డ్

వాషింగ్టన్, డిసెంబరు 1

అమెరికా ప్రజలు, ప్రస్తుత ప్రభుత్వమూ రాబోయే నూతన ప్రభుత్వం భారత్ అమెరికాల మధ్య పరస్పరమైత్రీ, సహకార సంబంధాలు కోరుకుంటాయని అధ్యక్షుడు ఫోర్డ్ "హామీ" యిచ్చారు.

అమెరికా రాయబారిగా కొత్తగా నియమింపబడిన శ్రీ కేనర్‌సింగ్ అధికార నియామక పత్రాలను స్వీకరిస్తూ ఆయన పై విధంగా హామీ యిచ్చారు.

ఉభయ దేశాల ప్రయోజనాలమధ్య ఘర్షణేమీ లేదని, ప్రస్తుతం ఉభయ దేశాలమధ్య మంచి సంబంధాలున్నాయని, వాటిని మరింత పటిష్టం చేయడానికి అవకాశమున్నాయని ఫోర్డు అన్నారు.

శ్రీ కేనర్ సింగ్ వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ఫోర్డుకు తన నియామక పత్రాలు సమర్పిస్తూ రాష్ట్రపతి వక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అభినందన సందేశాలను అందజేశారు.

"మన ఉభయ దేశాల మధ్య చాలా దూరం వున్నప్పటికీ, సంస్కృతి,చరిత్రలో వ్యత్యాసం వున్నప్పటికీ ఉభయులకు సమిహితం చేసేవి కూడా వున్నాయని శ్రీ ఫోర్డు అన్నారు.

దక్షిణాసియాలో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు మీ దేశం చేస్తున్న కృషిని మా ప్రభుత్వం గుర్తించి అభినందిస్తున్నదని అయనన్నారు.

దక్షిణాసియా ప్రజలకు ఆర్థిక ప్రగతి, సామాజిక న్యాయం చేకూర్చే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తూ, తీవ్రమైన పోటీతోకూడుకున్న వాతావరణంలో నిర్వహించడం దుష్కరమన్న విషయం మాకు తెలియదు కాదు. ఆప్రాంతంలో ఉద్రిక్తతలు తొలగించడం ప్రారంభమైన చర్యలు ఎరిగి సడలిపోవని ఆశిస్తున్నాం అన్నారు.

అమెరికా, భారత సంబంధాలను ప్రస్తావిస్తూ ఉభయ దేశాల మధ్య పరిపక్వమైన స్నేహం సంబంధాలే వ్యాపారం కావాలన్న భారత అకాంక్షతో ఏకీభవిస్తున్నామన్నారు.

అదనపు డి. ఎ.

నాగపూర్, డిసెంబరు 1

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నిన్న తమ ప్రభుత్వ ఉద్యోగులకు మూడు అదనపు డి. ఎ. వాయిదాలు మంజూరుచేస్తూ ప్రకటించారు.

ఈ సంవత్సరం మార్చి 1 వ తేదీనుంచి యిది అమలు జరుగుతుంది.

మూడు వారాల్లోనే రొడీషియాలో మెజారిటీ తాత్కాలిక ప్రభుత్వం

ఆఫ్రికా జాతీయ నాయకుల డిమాండ్

జెనీవా, డిసెంబరు 1

మూడు వారాల లోగానే రొడీషియాలో జాతీయ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆఫ్రికా జాతీయ నాయకులు జోషువాకోమో, రాబర్ట్ ముగాబేలు నిన్న ఇక్కడి కోరారు.

ప్రధానమైన అధికారాలన్నీ ఆఫ్రికా జాతీయులకే అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

డిసెంబరు 20 వ తేదీనుంచి బ్రిటిష్ ప్రభుత్వం రెసిడెంట్ కమిషనర్‌ను నియమించాలని కోరారు. జెనీవా ఒప్పందాన్ని పూర్తిగా అమలుపరచే బాధ్యతలను రెసిడెంట్ కమిషనర్‌కు అప్పగించాలని కూడా వారు డిమాండ్ చేశారు.

రొడీషియా సమావేశం బ్రిటిష్ ఛైర్మన్ బర్ రిచర్డ్‌తో గంట సేపు చర్చించిన అనంతరం ఆఫ్రికా జాతీయ నాయకులు తమ డిమాండ్లు ఔదిలను విడుదలచేశారు.

ఏర్పాటు చేయబోయే తాత్కాలిక మంత్రి వర్గానికి కార్యనిర్వాహక అధికారాలతో సహా అన్ని పార్లమెంటు అధికారాలు కూడావుండాలని వారు కోరారు.

రిచర్డు వ్యాఖ్య

ఆఫ్రికా జాతీయ నాయకుల డిమాండ్లు అవాస్తవిక మైనవని రొడీషియా ఛైర్మన్ బర్ రిచర్డ్ వ్యాఖ్యానించారు.

సమావేశాన్ని సమర్థవంతంగా ఛైర్మన్‌గా తాను ఏదైనా ఒక ప్రతినిధివర్గానికి మాత్రం కాదు" అని ఆయన అన్నారు.

స్మిత్ వైఖరిపై వివరణ

సాలిస్బరీ, డిసెంబరు 1

జెనీవా శాంతి చర్చల్లో వెంటనే పాల్గొనాలనే ఉద్దేశం రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌కు లేదని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

వచ్చే గురువారం స్మిత్ తిరిగి జోహాన్‌నెస్‌బర్గ్‌కు వెళ్ళనున్నప్పటికీ ఆ సమావేశానికి హాజరుకావడం లేదని ఆయన తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి పర్యటన

పరదలకు గురైన ప్రాంతాల సందర్శన

భీమవరం, నవంబరు 30

పశ్చిమ గోదావరి జిల్లాలో యిటీవల సంభవించిన తుఫానుకు గురైన ఏజీరు, వింతలపూడి, తాడేపల్లిగూడెం, ఏలూరు, తాలూకాలలో అటవీపరిశ్రమల మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి పర్యటించారు.

బారీవర్షాలవల్ల తమ్మిలేరు, ఎర్రకాలువ, రాళ్ళగెడ్డగు, జల్లేరు నదులు పరీవాహక ప్రాంతాలు పరదలలో మునిగి తేలుతున్నాయని ఆయన పత్రికల వారికి తెలిపారు.

ఈ పరదవల్ల పొలాలు మునిగిపోవడమేగాకుండా పంటలకు కూడా నష్టం సంభవించిందన్నారు. అలానే కొల్లేరు పోలాలు దెబ్బతిన్నాయి. ఫలితంగా కొల్లేరు రైతుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా తయారైంది. నిటి వరద పొలాల్లో వర్షపునీరు, మురుగు నీరు నిలిచి వుందని ఆయన తెలిపారు.

రెండవ పంట వేసుకునేందుకుగాను 3 లక్షల ఎకరాలకు నీటిసౌకర్యం

"దేవుడే గెలిచాడు" లో ఒక సన్నివేశం

చిత్ర సమీక్ష

దేవుడే గెలిచాడు

ఆత్మలకు, పునర్జన్మలకు సంబంధించి పరిశోధన జరుగుతున్నా, చనిపోయిన వారెవరికి ప్రేమ, మమకారం మధ్య మంచి మనిషి మనస్సు (ఆత్మ)రోజులైన బంధం పెంటిమెంటును జోడించి, తక్కని కథలో, తక్కని కథనంతో రంగులలో అద్భుతంగా చిత్రీకరించ బడిన చిత్రం తన సాహసాన్ని, తెలివి, తెగువగల విజయ నిర్మాత సహవర్యాన్ని నిరూపించి కృష్ణ సమర్పించిన "దేవుడే గెలిచాడు."

ఓ ఎస్టేటు యజమాని కొడుకు విజయ్. ఎస్టేటులో పనిచేసే ఒకతని కూతురు రజని. ప్రేమగా మారిన వాళ్ళిద్దరి పరిచయం చెట్టు పుట్టలు, కొండలు, కోనలు మధ్య పరిచయించి "రజనీ.....విజయ్".....అంటూ పాడింది. ఆడింది. కానీ కోరికలు తీరలేదు ఆశలు పండలేదు. మేనమామను గిట్టక ద్వేషానికి రజనీ బలై పోయింది.

అయినా పెళ్ళాడిన సావిత్రి అప్యాయత అమాయకత్వం, అనురాగం విజయిని మళ్ళీ మనిషిని చేసింది. చెల్లెలే చూపే ప్రాణమైన అనురాగమూర్తి సావిత్రి అన్న డాక్టర్ వేణు. అంతా కలసి ఎస్టేటులో పుండగా ఆశలు తీరని రజని 'ఆత్మ' సావిత్రికి కనిపించి, కలవర పరిచింది. చివరకు అపాకరీరాన్నే ఆవహించింది. సావిత్రి ఆత్మ బలహీనమై, సావిత్రి రజనిగా వ్యవహరించింది. ఆశలు తీర్చుకొనేందుకు ఆరాట పడింది. అనుమానం అందరికీ కలిగినా, కథవరంతో, అంతా కనిపెడుతున్న వేణు రజనీ ఆరాటానికి అడ్డుకట్టయి నిలిచాడు. "దేవుడున్నాడన్నాడు" - అంతకన్నా అరికట్టలేక శక్తి "ఆత్మ"జన్మదన్నది రజనీ. రజని తల్లి మనసులో మంచితనం 'దేవత'గా సాక్షాత్కరించి రజనీ ఆత్మ అనంతంలో కలసిపోయేంతగా "దేవుడే గెలిచాడు" అన్నది ఆ కథ.

ఇక కథనం పరిశోధన అంశానికి పరిమితమైనా అప్యాయతలను, అనురాగాలను మధ్య సెంటిమెంటులోపాటు ఉత్కంఠతకలిగేలా, థ్రిల్ అనిపించేలా అనుపైన లోకేషన్లలో నన్ని దేశాలను కూర్చడంలో విజయ నిర్మాత స్క్రీన్ప్లే, దర్శకత్వ ప్రత్యేకత, హృద్యంగా, అద్భుతంగా చిత్రీకరించడంలో పుష్పాల గోపీకృష్ణ కెమెరా ప్రతిభ పోటీ పడ్డాయి. "విజయ్ రజనీ" పాట జలపాతాల నవ్వుతిరో, కొండల మౌనములమధ్య గువ్వల్లా గుసగుసలాడుతున్నట్లు సువర్ణగా చిత్రీకరించారు.

ఈ కాలం...పని రాలాలు ప్రతకాలి" పాట పదే పదే పలుమార్లు ఉత్కంఠతతో పాటు హృదయాలను స్పృశిస్తుంది.

అలు రామలింగయ్య, సూర్యకాంతంల్లో సమతల అధునిక రీతి విషయాలను అమాయకత్వం నిండిన రమప్రభ బుడ్డులు బుద్ధి చెప్పడంలో సంస్కారానికి చోటివ్వడం గొప్పగా వుంది.

ప్రేమ పరవశంతో పరుగులు తీసి సవరుచు రజనిని, పెళ్ళాడి ప్రేమతో పాటు కట్టు, బొట్టు అమాయకత్వంతో ఆకట్టుకున్న సావిత్రిపాత్రధారిణి,స్వభావాలతిన్నత్వమున్న, రజనీ పాత్రలో వెన్నిరాజై నిర్మాత మురిపించినా, రెండు పాత్రల స్వభావాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించడం నటిగా విజయ నిర్మాత విశేషం. విజయ్‌గా కృష్ణ, వేణుగా జగ్గయ్య చాలా గ్లామరసగా, హుందాగా నటించారు. మోహన్‌బాబు మున్నత్వమైన విజని పాత్రుంది.

దాదయుక్తమైన అన్వేలాచార్య మాటలలో ప్రయోగాన్ని కూడా అర్థవంతంగా చూపే కొత్తదనంతో రమానంద్, ఎస్. రమణాచార్ నిర్మించిన యీ విజయకృష్ణ మూవీస్ చిత్రాన్ని ఆంధ్రలో తారక రామారావు విడుదల చేశారు.

—వీ రా.

జర్నలిస్టుల సభలో పద్మశ్రీ శ్యాంబెనగల్

రచయిత ఇంటర్నేషనల్ అధినేతలు శ్రీ కేశన జయరామ్, శ. వెంకట్రామరెడ్డి, పద్మశ్రీ శ్యాంబెనగల్ పరిచయాన్ని యానిలో 5 వ తేదీ 'చోళ' భవంతిలో - ఆంగ్ల, తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ,ఉర్దూ, సింహళ పాత్రికేయ ప్రముఖులకు కలుగజేశారు. శ్రీ ఆంధ్ర. బి. యస్. రెడ్డి, శ్యాంబెనగల్ యితర ప్రముఖులను "అతిథ్యావేదికపై మీదికి ఆహ్వానించారు.

శ్రీ బి. యస్. రెడ్డి అధ్యక్షోపన్యాసంలో నేను శ్రీ బెనగల్‌కు అపరిచిత వ్యక్తిని. కాని బెనగల్ మనందరికీ సుపరిచితవ్యక్తి. తెలుగు భాషలోని మాన్నత్యాన్ని గుర్తించిన శ్రీశ్యాం తెలుగు చిత్రానికి దర్శకుడై ఈనాటి యువ దర్శకులకు మార్గదర్శి కాగలడని ఆశిస్తూ వారి చిత్రం తెలుగుదేశానికేగాక-అంతర్జాతీయ చిత్రాలకానికే తలమానికం కాగలదని శ్రీ బెనగల్‌కు శుభాశీస్సు లందించారు.

పారితోషికం కాదు....

శ్రీ డి. వి యస్. రాజు శ్రీ బెనగల్‌వద్ద తన గౌరవభావాన్ని ప్రకటిస్తూ వారి తెలుగు చిత్రసీమకాక గుర్తింపుగా పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమ నేడు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ. ప్రభుత్వం చిత్ర పరిశ్రమపై సద్భావం పెంచుకొని తగిన చేయూత నివ్వవలసిందని కోరారు.

రెక్క రూపాయల పారితోషికంలో నిర్మాత పంచోషించలేదని,నిసరీతమైన సమస్యలధారం నుండి నిర్మాత బయటపడే చిత్రసీమలో అక్షరాలకు అక్షరాలు సంపాదించుకోలేకపోయినా నిలవడేట్లు తగిన సహకారం చేయాలన్నారు.

ఆత్మ పరిశీలన

కొయిలి అధినేత శ్రీ యం. ఎస్. రెడ్డి మాట్లాడుతూ తారీయ బహుమతి రాలేదన్న నిరాశతో మాట్లాడే బదులు జాతీయ బహుమతి అందుకున్న స్థాయిలో మనం చిత్రాలు నిర్మించామా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి మంచిదన్నారు.

శ్రీ శ్రీ ప్రసంగిస్తూ బెనగల్ "మనం అంటే పెరటిచెట్టు" అని బెనగల్ నుంచి దివ్య చిత్రాలు వస్తాయని, బెనగల్ నిర్మించే తెలుగు చిత్రం విశ్వవ్యాప్తి పొందగలదని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ వి. సుబ్బయ్య ప్రసంగిస్తూ, శాంతారాం, బి. యస్. సత్యనారాయణ ప్రముఖుల తర్వాత బెనగల్‌లో మరో నూతనాధ్యాయం ప్రారంభం అవుతుందని ఆశిస్తున్నాను. లక్ష్యశుద్ధితో తీసే బెనగల్ చిత్రానికి అంతర్జాతీయ ఖ్యాతి లభించగలదని పేర్కొంటూ కేశవం నిర్మాత, దర్శకుల్లోనే గాక నటనయిల్లో కూడా మీరు రాణించాలని కోరారు.

శ్రీ త్రిశూలం ప్రసంగిస్తూ సాంకేతిక విలువలన్నీ సమకాళీనులుండేవారు వాటినివర్తనుబట్టి అనగానూ చేసుకొన్న వాడు చిత్రంతక్కువదిగా తీర్చిదిద్దగల్లారు అనిపేర్కొంటూ బెనగల్ లాంటివాళ్ళుంటే దక్షిణభారతానికి తలమానికం కాగలదని భావిస్తున్నానన్నారు.

లిప్‌స్టిక్ కూడా లేకుండా వాణిశ్రీ....

ఈచిత్రంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వాణిశ్రీ ప్రసంగిస్తూ శ్రీ బెనగల్ చిత్రంలో నటించడం తన అదృష్టమని, ఎలాంటి చేకట్ కనీసం లిప్‌స్టిక్ కూడా లేకుండా యీ చిత్రంలో నటిస్తున్నానని తెలిపారు.

నిర్మాత శ్రీ కేశనజయరాం. కృతజ్ఞతలు సమర్పించినట్లు తెలిపారు.



"సావాసగాళ్ళు" రమాప్రభ, సగేష్, అల్లు రామలింగయ్య

"ఏడడుగుల అనుబంధం"

సహనంతోను దీక్షతోను శ్రీలు ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని కార్యం సాధించగలరనే సత్యాన్ని నిరూపించినచిత్రాన్ని దాటూ ఇంటర్నేషనల్ బ్యానరుపై జయసుధ-ప్రభాకరరెడ్డి నారాయణరావు, గిరిబాబు, కృష్ణుడుహరిబాబుయలక్ష్మి,కె వి. చలం.హనా. రాని కొండలరావు, మిక్కిలినేని దేవదాసు మున్నగువారితో శ్రీ శాశంది వెంకటేశ్వర రావు (గుంటూరు) నిర్మిస్తున్నారు.

దుద్దిపట్ల నూరి కథ, మాటలు, శ్రీకరపత్తి సంగీతం, దేవదాసు ధాయ, దిలీప్ సింగ్ కళ నిర్వహిస్తున్న ఈ చిత్రం దర్శకుడు శ్రీ లక్ష్మీదీపక్. ఆంధ్రలో విజయావారు విడుదల చేస్తున్న ఈ చిత్రం యిప్పటికి పది శాతం పైగా పూర్తి అయింది.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనముల శాఖ
ప్రజా పనుల విభాగము
ఫోను : 863

తంతి : సూపరింటెండింగ్ - రోడ్సు విజ్జు

సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు, భవనముల శాఖ వారి కార్యాలయము, కర్నూలు.

చిట్ టెండరు నోటీసు

నెం. 17/76-77 ది. 19-10-76

ఈ దిగువ కనబరచిన పనులకు 'లమ్‌సమ్' కంట్రాక్టు పద్ధతి పైన సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు భవనముల శాఖ 'బి' క్యాంపు కర్నూలు వారిచే నీలు చేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖలో తమనుగుణంయిన తరగతులలో నమోదు చేయించు కొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల దస్తరుండి క్రింద 8 వ కాలములో కనబరచిన కంట్రాక్టర్ల నుండి 16.12.76 వ తారీఖున సాయంత్రము 3.00 గంటలవరకు హిందూ దేశ కాలమానము ప్రకారము తీసుకొనబడును. అదే రోజున 3.30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేతగాని తెరవబడును.

1. టెండరు షెడ్యూల్సు కొరకు పంపనున్న దరఖాస్తులను 6 వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూళ్ళ కొరకు గాను 5 వ కాలములో కనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారి ఖాతాకు '882 ప్రజా పనుల రిమిటెన్సు 111 అదర్ రిమిటెన్సు' జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రాజెక్టులో జమ కట్టి సదరు రసీదులను వారి దరఖాస్తులతో తప్పక జతపరచ వలయును. 5 వ కాలములో కనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పేరుమీద జమకట్ట బడిన డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టులు, పోస్టలు ఆర్డర్లుకూడ టెండరు షెడ్యూల్సు కొరకు నిమిత్తము అంగీకరించ బడవు. 'కాల్ డిపాజిట్లు' గాని మరియు యితరమైన డిపాజిట్లుగాని అంగీకరించ బడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళ పైకము వాపసు చేయబడదు.

2. పైన సూచించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సు కొరకుగాను 1-12.76వ తారీఖున సాయంత్రము 5.00 గంటల వరకు స్వీకరించబడును. తరువాత వచ్చిన దరఖాస్తులు గమనించ బడవు.

3. అర్హతగల దరఖాస్తు దారులకు 8-12.76వ తారీఖు నుండి 10.12.76వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూల్సు యివ్వబడును. టెండరు షెడ్యూల్సు పోస్టులో ఎట్టిపరిస్థితులలోను పంపబడవు.

4. (3)వ కాలములో కనబరచిన ప్రథమ ధరావత్తు సొమ్ము 843 సివిల్ డిపాజిట్సు.1 రెవిన్యూ డిపాజిట్సు'కు అయా పనుల కెదురుగా 5వ కాలములోనైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారి ఖాతాకు జమకట్టవలయును. డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టులుకూడా అంగీకరించబడును. చెక్కులు గాని మరి యే యితర డ్రాఫ్టులుగాని అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీద్వారా 4 వ కాలములో జమ పరచవలసిన సొమ్ము డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టుద్వారా ప్రథమ ధరావత్తు కట్టినరిదిగానే అగ్రిమెంటు వ్రాయు సమయమున జమ పరచవచ్చును. చీఫ్ ఇంజనీయరు రహదార్లు భవనములశాఖ వారికి, ఒకేసారిగా, 50,000 రూపాయలు ధరావత్తు సొమ్ము కట్టి, తరచుగా నడుపాయములు పొందియున్నవారు, 3 వ కాలములో కనబరచిన ధరావత్తు సొమ్ములో 2/3వ వంతు కట్టిన చాలును.

5. అవసరముగా వాని, ప్రథమ ధరావత్తు లేకుండా వాని సమర్పించబడిన టెండర్లు అవిధేయతగా నిరాకరించ బడును.

6. ఏ అవాంతర కారణములచేత నైనను టెండరు స్వీకరించే తేదీన కార్యాలయము మూయబడిన యెడల టెండరు తెరిగి కార్యాలయము పనిచేయు రోజున ఎన్నదగిన వేళ యందు స్వీకరించబడును.

7. సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రజా పనుల రహదార్లు భవనములశాఖ కర్నూలు వారు ఏ టెండరు అయినను అన్ని టెండర్లను ఏ కారణము సుదుపరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగి యున్నారు.

సం. సయ్యద్ బాసా మొహిద్దీన్
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
'ఆర్. అండ్ బి.' కర్నూలు సర్కిలు,
కర్నూలు-2

DIPR/1733/76

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజా పనుల (రహదారులు మరియు భవనములు)శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 46/76-77 ది. 18.11.76

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, రహదారుల శాఖ విశాఖపట్టణము వారిచే నీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. లో నమోదు చేయబడి నుదహరింపబడిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు. మరియు పేరు పొందిన కంపెనీల పద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు పి. డబ్ల్యు. డి. భవనములు రహదారుల శాఖ పనికిదుడుగా టెండర్లు 3.30 గంటలకు తెరవబడును. అదే రోజున టెండర్లు 4.1.77 సాయంత్రం గం॥ 3.00 వరకు రీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరుతో పాటుదిరూపు ద్రాఫ్టు లేక చలాను ద్వారా	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున బ్యాంకు గ్యారంటీ ద్వారా	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా	పనికి అర్హత గల తరగతి	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	5 వ నెంబరు జాతీయ రహదారి మద్రాసు కలకత్తా రోడ్డు పై 604 / 6480 నుండి 609 / 7 (విశాఖపట్టణము భువనేశ్వరము రోడ్డు కి. మీ. 183 00 నుండి 191.00 వరకు వెడల్పు చేయుట బల వరచుట, మిగిలిన పని.	7,605	5070	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రహదారులుమరియు భవనముల శాఖ రాజమండ్రి రహదారుల డివిజను శ్రీకాకుళం	104-26	12 మాసములు	రెండవ తరగతి ఆ పైన తరగతికి చెందిన కంట్రాక్టర్లు

2. టెండరు పత్రములు కొరకు అప్లికేషన్లు ది. 22-12-76 వరకు రీసుకొనబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రజరీలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్సు, III అదర్ రెమిటెన్సెస్" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమచేసి, చలాను రిజిస్ట్రేషన్ అయారు ధృవ పత్రముల నకలులో కూడా పంపవలయును. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టులు పైన సూచించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర జమకట్టి జతపరిచినవూ అమోదించబడును. డిమాండు డ్రాఫ్టులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి హెడ్ క్వార్టర్సులో కాక ఇతర బ్యాంకులలో కట్టిన యెడల కలక్షన్ చార్జీలను అదనముగా రూ॥ 2/- (రెండు రూపాయలు) కట్టవలయును. టెండరు పత్రముల కొరకు ది. 22-12.76 న చేరిన సరిఅయిన దరఖాస్తులకు, ఆ దరఖాస్తు దారులకు ది.29-12.76 నుండి 31-12.76 వరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో ఇవ్వగలరు. టెండరు పత్రములు పోస్టులో పొందగోరువారు, వారి అప్లికేషన్‌తో పాటు 25x40 సెం. మీ. సైజు భాళీ కవరుపై సరిపడు స్టాంపులు అంటించి చిరునామా వ్రాసి జతపరచినవూ పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైననూ, చేరకపోయినవూ ఆలస్యమయినవూ, సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యతా లేదు. సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైననూ, ఏ కారణం పుదహరింపకనే తిరస్కరించు అధికారము పొందియున్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

(సం.) టి. కృష్ణ మూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు, (సి. డబ్ల్యు. డి.)
రహదారులు మరియు భవనముల శాఖ,
విశాఖపట్టణము - 13.

DIPR/1983/76.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు,
టెలిఫోన్ నెంబరు 1085

చిట్ టెండరు నోటీసు నెంబరు 22/76-77 తేది 18-11-76

నీలు చేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 21-12-76 మధ్యాహ్నము 3 గంటల వరకు (బి. యస్. టి.) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొన బడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే గాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచే గాని తెరవబడును. అలస్యముగా చేసిన టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలు కోరువారు తాము నిపిలు పనులు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజా పనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానా లేక బ్యాంకుద్రాఫ్టు టెండరుతో	ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ అగ్రిమెంటు వ్రాయు సమయమున	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా	టెండరు షెడ్యూలు అమ్మకపు తేదీ	పనికి అర్హత గల తరగతి	టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7	8
1.	టంగుటూరు - పొదిలిరోడ్డు కి. మీ. 12-00 నుండి 24-00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	రూ. 4500-00	రూ. 300 000	ఒంగోలు	రూ. 72.10	9 నెలలు	I నుండి III
2.	ఖుచ్చినపల్లి రోడ్డు కి. మీ. 6-00 నుండి 12. 20 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	3000-00	2000-00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III
3.	ఇందుపూడుపేట - టూపురోడ్డు కి. మీ 6.00 నుండి 9.12 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	3000.00	2000-00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III
4.	అనూపల్లి-సెంబలోనోరోడ్డు కి. మీ. 22.00 నుండి 27.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	3000 00	2000.00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III

టెండరు షెడ్యూలు కోరువారు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు, రహదారులు, మరియు భవనములు నెల్లూరు సర్కిలు వారికి 10-12-76 వేతి సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలయును. పిలవబడ్డవారే టెండరు షెడ్యూలు ఖరీదు అలవ కాలములో నూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనముల డివిజన్ వారి ఖాతాకు "882 పి. డబ్ల్యు 111 అదర్ రెమిటెన్సెస్" జమకట్టి ఆ రసీదును వారి దరఖాస్తులతో తప్పక జతపరచ వలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావత్తు సొమ్ము నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనములు, డివిజన్ వారి ఖాతాకి "843 సివిల్ డిపాజిట్సు - 1 రెవిన్యూ డిపాజిట్సు" పద్దు చెల్లించిన చలానాలు సదరు టెండరులో జత పరచవలయును. అట్లు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడిన టెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ దాఖలా జత పరచలేని పరిస్థితులలో ఆ మొత్తము కూడా చలానాగా కట్టి టెండరులో జత పరచవలయును. ఆదాయపు పన్ను శాఖ వారి పద్దు పరిగణించబడి పూర్తి పన్ను చెల్లించిన దాఖలా సర్టిఫికెటును టెండరులో జత పరచవలయును. ప్రథమ ధరావత్తు సొమ్ము రూ. 10,000/- మించిన మొత్తమునకు చలానా బదులు బ్యాంకు గ్యారంటీ యిచ్చుటకు అనుమతింపబడినది.

టెండరు షెడ్యూలు తేది 15-12-76 నుండి 17-12-76 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి అసిస్టెంటు ఇంజనీరు వారిచే గాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచే గాని తెరవబడును. టెండర్లు పరిగణింపబడవు.

సదరు సూపరింటెండింగు ఇంజనీరు ఏ టెండరునైనా లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము కలిగి యున్నారు.

జి. ఆల్‌బర్ట్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదార్లు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

DIPR 1085/75

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నీటి పారుదల మరియు విద్యుత్ శాఖ, నీటి పారుదల సర్కిలు,
భద్రాచలం.

టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన పనులకు నీలు చేసిన టెండర్లు ప్రజా పనుల విభాగంలో 1, 2 మరియు 3 వ తరగతులలో జి. పి. నెం. 1077 తేది 10-7-67 ప్రకారము రిజిస్టరు కాబడిన కంట్రాక్టరుల నుండి మరియు ప్రసిద్ధ చెందిన సంస్థల నుండి (రెప్యూటెడ్ వర్క్సు) సూపరింటెండింగు ఇంజనీరు, భద్రాచలము వారిచే వారి కార్యాలయమునందు 23-12-76 తేదీ సాయంకాలము 3 గంటల వరకు తీసుకొనబడి అదే రోజున 3.30 గంటలకు కంట్రాక్టర్ల లేక వారిచే నియమింపబడిన ఏజంట్ల సమక్షమున తెరవబడును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ	ధరావత్తు సొమ్ము: టెండరుతో పాటు డిపాజిట్ రూపము	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరు పత్రములు కొరకు అప్లికేషన్లు	టెండరు పత్రములు స్వీకరించు తేదీ	టెండరు పత్రములు తెరచు తేదీ	పని పూర్తి చేయు కాలం
1.	సామర్లకోట కాల్వ కి. మీ. 6.64 నుండి 9 25వరకు రిపేరు చేయుట	ఎస్.ఎస్.	4500	3000	21.00	16-12-76 నుండి 18.12-76 వరకు	14-12.76	15నెలలు	
2.	డిటో	కి. మీ. 9.25 నుండి కి. మీ. 12.27 వరకు రిపేరు చేయుట	డిటో	4300	2850	డిటో	డిటో	డిటో	డిటో
3.	డిటో	కి. మీ. 12.27 నుండి కి. మీ. 15.72 వరకు రిపేరు చేయుట	డిటో	4000	2650	డిటో	డిటో	డిటో	డిటో
4.	డిటో	కి. మీ. 15.72 నుండి కి. మీ. 20.26 వరకు రిపేరు చేయుట	డిటో	5650	3750	డిటో	డిటో	డిటో	డిటో
5.	డిటో	కి. మీ. 20.26 నుండి కి. మీ. 22.93 వరకు రిపేరు చేయుట	డిటో	2800	1850	డిటో	డిటో	డిటో	డిటో
6.	డిటో	కి. మీ. 22 93 నుండి కి. మీ. 26.75 వరకు రిపేరు చేయుట	డిటో	4200	2800	డిటో	డిటో	డిటో	డిటో
7.	డిటో	కి. మీ. 26.75 నుండి కి. మీ. 30.60 వరకు రిపేరు చేయుట	డిటో	3900	2600	డిటో	డిటో	డిటో	డిటో
8.	డిటో	కి. మీ. 30.60 నుండి కి. మీ. 34.20 వరకు రిపేరు చేయుట.	డిటో	3450	2300	డిటో	డిటో	డిటో	డిటో
9.	డిటో	కి. మీ. 34.20 నుండి కి. మీ. 38.21 వరకు రిపేరు చేయుట	డిటో	3750	2450	డిటో	డిటో	డిటో	డిటో
10.	డిటో	కి. మీ. 38 24 నుండి కి. మీ. 43.88 వరకు రిపేరు చేయుట	డిటో	6150	4100	డిటో	డిటో	డిటో	డిటో
11.	డిటో	కి. మీ. 43 88 నుండి కి. మీ. 49 00 వరకు రిపేరు చేయుట	డిటో	5850	3900	డిటో	డిటో	డిటో	డిటో
12.	రాజానగరం కాల్వ కి.మీ. 6.64 నుండి కి. మీ. 15.28 వరకు రిపేరు చేయుట	డిటో	5700	3800	డిటో	డిటో	డిటో	డిటో
13	డిటో	కి. మీ. 15 28 నుండి కి. మీ. 20.50 వరకు రిపేరు చేయుట	డిటో	3100	2050	డిటో	డిటో	డిటో	డిటో
14.	డిటో	కి. మీ. 20.50 నుండి కి. మీ. 25.95 వరకు రిపేరు చేయుట	డిటో	2550	1700	డిటో	డిటో	డిటో	డిటో
15.	మందపేటకాల్వ కి.మీ 10.10నుండి కి. మీ. 18.5 వరకు రిపేరు చేయుట	డిటో	3450	2300	డిటో	డిటో	డిటో	డిటో

3. టెండరు పత్రములు పైన పుదహరించిన కాలములో కార్యాలయము పని చేయు దినములలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

4. టెండరు పత్రములు కావలసినవారు పైన పుదహరించిన పైకమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గోదావరి ఈస్ట్రన్ డివిజను వారి పేర గవర్నమెంటు ట్రజరీలో "882 క్యాష్ రెమిటెన్సు" ఖాతాకు జమకట్టి, చలానా ఎంపించవలయును. టెండరు ఫారములు పోస్టులో ఆలస్యము అయినగాని లేక అందకపోయిన గాని అందలు ఈ దిగువ సంతకముదారు రాయత రహితంగా.

5. టెండరు ఫారములు స్వయముగా గాని, లేక వారిచే నియమింపబడిన ఏజంట్లుగాని తీసికొనవలయును. అట్లు గాక పోస్టు నందు పొందగోరువారు అగత్యముగా రు. 4/- పై ఖాతాకు జమకట్టి, చలానా ఎంపించవలయును. టెండరు ఫారములు పోస్టులో ఆలస్యము అయినగాని లేక అందకపోయిన గాని అందలు ఈ దిగువ సంతకముదారు రాయత రహితంగా.

6. టెండర్లు దిగువ పేర్కొనబడిన నట్లయి చేయబడిన టెండరు ఫారములలో మాత్రమే ప్రాసి నీలువేసిన కవరులలో పెట్టి కవరుపైన "టెండరు" అని వ్రాయ వలయును.

7. 6. వ క్లాజు పరతులను లోబడని మరియు ప్రథమ ధరావత్తు సొమ్ము దాఖలు లేకుండ జతపరచబడ్డ టెండర్లు నిరాకరించబడును.

8. సూపరింటెండింగు ఇంజనీరు ఇరిగేషన్ సర్కిలు, భద్రాచలము వారికి ప్రత్యేకమైన టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలదు.

9. పని నిమిత్తముగా కట్టవలసిన ధరావత్తు సొమ్ము పని ఎస్టిమేటు మొత్తము పై 1½% డిమాండు డ్రాఫ్టు రూపమున గోదావరి ఈస్ట్రన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర గవర్నమెంటు వారిచే నమోదుచేయబడిన ఏ బ్యాంకులో నైనా కట్టవచ్చును. ఎగ్రిమెంటు వ్రాయు సమయములో పని మొత్తము పై 1% తిరిగి డిమాండు డ్రాఫ్టు మూలముగా గాని, బ్యాంకు గ్యారంటీగా గాని కట్టవలెను.

(సం) యం. హనుమంతరెడ్డి
సూపరింటెండింగు ఇంజనీరు
నీటి పారుదల మరియు విద్యుత్‌శాఖ
నీటి పారుదల సర్కిలు, భద్రాచలము.

DIPR/1971/76

'పచ్చి కరువు'తో కొట్టుమిట్టాడుతున్న మన ధాన్యాగారం గోదావరి డెల్టా

మొలలోతు నీటిలో మొలకెత్తుతున్న పంటపొలాలు: గుండెలు చెరువయే జలప్రళయ విధ్వంసబీభత్సం

విజయవాడ, డిశంబరు 1

ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యాగారంగా ఖ్యాతి చెందిన పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో ఖరీఫ్ పరిపంటను చేతికందే తరుణంలో పరుసగా మూడు తుపానులు దెబ్బ మీద దెబ్బ తీసాయి.

చెరుకు, అరటి తదితర వాణిజ్య పంటలు నేలపాలయ్యాయి. ఈ దుర్భర పరిస్థితిలో శిస్తు రెమిషన్, అన్నిరకాల రుణాల వసూలు వాయిదా, రెండవ పంటకు పెట్టుబడి సమకూర్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా రైతాంగం, ప్రజాసంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి.

వివిధప్రాంతాలనుండి మా విలేకరులు పంపిన సమాచారం యిలావుంది : సం॥)



పెనుగొండ సక్కిలి కాల్వ పొంగి కోసిన పసలు కొట్టుకుపోతున్న దృశ్యం

విపరీతంగా నష్టపడిన తోటలు పంటలు

తక్షణ సహాయకచర్యలకై పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

పశ్చిమ గోదావరిజిల్లాలో నవంబర్ 4, 5 తేదీలలో వచ్చిన గాలివానవల్ల అరటి తోటలు మొత్తంగా ధ్వంసమయ్యాయి.

చెరకుతోటలు పడిపోయాయి. నష్టంవచ్చిన కొబ్బరి తూపాయలలో ఉంటుంది.

వరి ధాన్యం కొంత రాలిపోయింది. మిగిలిందంతా నేల కొరిగిపోయింది. మెట్ట ప్రాంతాలలో నాటు పొగాకు, వర్జీనియా పొగాకు, మిర్చి తోటలు పూర్తిగా పోయాయి. రైతులు తిరిగి ఈ తోటలన్నిటిని నాటి చేయవలసివచ్చింది

ఎడి రోజులు ఎండలుపడే వాతావరణం బాగుండడంలో జిల్లా అంతటా రైతులు పెద్ద ఎత్తున కోతలు ప్రారంభించారు. కాని, మూడోరోజంతా చేసిన పనంతటిపై పుండగానే 17 వ తేదీన తిరిగి గాలివాన ప్రారంభమై 17, 18 తేదీలలో భారీ వర్షాలు కురిశాయి. 21 వ తేదీ వరకు వర్షాలు జిల్లాలో అక్కడక్కడా పడుతూనే వున్నాయి. దీంతో మెట్ట, మాగాణి అంతా జిల్లా అంతటా రైతాంగాన్ని కృంగదీసేలా దెబ్బతిని పోయాయి. పల్లపు ప్రాంతాలన్నీ జలమయ మైపోయాయి. ఎనరుమీదవున్న వరిగడ్డి కుళ్ళిపోయి మొలకంపుకొడుతున్నవి. అష్టకష్టాలుపడి రైతు పనలను రోడ్లకు తెచ్చి కష్టంమీద మూసాలు చేస్తున్నాడు. దగ్గరలో రోడ్లుగాని పెద్ద దిమ్మలుగాని అనేక ప్రాంతాలలోని పనలు, గడ్డి కుళ్ళిపోయి ధాన్యం మొక్కలు వచ్చినవి.

కోయని చేలు బోదెలో నీరు అంటుపోయి కొట్టిక పోతున్నాయి. కాల్లేరు ప్రాంతంలోవున్న తూములలో రోయుండా వున్న చేలలో ధాన్యాన్ని గొరకలు (ఒక రకం చేపలు) వరకలు లాంటి పక్షులు తినేస్తున్నాయి. ఎటో విధంగా అధిక కూలి డబ్బు యిచ్చి ధాన్యము పనులు చేద్దామన్నా మామూలుగా అయ్యే కూలీకంటే నీటిలో పనులు ఒడ్డుకు తెచ్చి మూసాలు చేయటానికి నాలుగింతలు కూలీలు చెరనాం మూసాలు నిస్తున్నారు. కుదరకొందరు కోయకుండా దాచుకు కిచ్చేయాలని చంటున్నారు. ఈ పరిస్థితిలో వర్షములు మరి వస్తాయి. 62 నుండి 72 వరకు కొన్నారు.

ఇక మెట్ట ప్రాంతాలలో మిర్చి, పొగాకు తోటలు రెండవసారి కూడా నష్టం వచ్చింది. ఈ తోటలను వేసిన వేటుకనగా పండి పక్షపుం ఎరువు పర్షాలకు కొట్టుకుపోయింది. తిరిగి వెంటనే కోటకోటానికి తోటలను వేసే రసాయన ఎరువులు అందుబాటులో లేవు. చెరకు, అరటి, పొగాకు మూడగాయం రోటలన్నీ కలసి యీ సంవత్సరంలోనే రు. 100 కోట్ల నష్టం వుండేవిధిలో వుంది. జిల్లాలో వగటున 8 ఇన్చుల కంటే మించదు.

1976 రెండవ పంట (దాళ్వా) వెనుకటి గుర్తైపోగా, ఈ సంవత్సరం చెరకు, పొగాకు అనే కిపక్షణ లేదుండా రైతులు రెండు పంటల విపరీత నష్టాలలో కష్టాలపడ్డారు. తక్షణ మే సహాయక చర్యలు ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

జిల్లా సంఘ కార్యాలయంలో యీ నెల 22 న సంఘ అధ్యక్షులు శ్రీ సంకు అప్పారావు అధ్యక్షతన సమావేశమై యీ కార్యవర్గం జిల్లాలో వర్షధాటి నంబరుతీసి నష్టపోయిన ప్రభుత్వ సహాయక చర్యలకై విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం ఎఫ్. సి. ఐ. ద్వారా ధాన్యాన్నంతా ప్రభుత్వం పట్టుయించిన రేట్లకు కొనేలా, ఎకరం 10 బస్తాలలోపు వండిన రైతులందరికి శిస్తు రెమిషన్ యివ్వాలని, తక్కావీ రుణాలు వసూలు వాయిదా వేయాలని, అరటి పగుకు, మిర్చి, పొగాకు తోటలకు ఎకరానికి 3 బస్తాల మోనియా, 2 బస్తాల సి. ఎ. ఎన్. వెంటనే సప్లయి చేయాలని, షెడ్యూల్ బ్యాంకులు, సహకార సొసైటీలనుండి ప్రభుత్వం నేరుగా రైతులకు విరివిగా అప్పులిప్పించాలని, తీర్మానంలో కోరారు.

పెద్దాపురం తాలూకాలో నోటుదాకా వచ్చిన పంట నీటిపాలు

పెద్దాపురం తాలూకాలో కోసిన పనలు నీటిముంచిపోయి. కోతకు వచ్చిన చేలు, నోటిదాకా వచ్చిన పంట గంగపాలై రైతులు గిగ్గిలాడి పడిపోతున్నారు.

అంతకుముందు జరిగిన వర్షాలకేర్పడ్డ రైతులు కోలుకోలేక పరిస్థితిలో నున్న సమయంలో తిరిగి ఈ నెల 5 వ తేదీ నుండి ఎడతెరిపి లేకుండా పడిన వర్షాల వల్ల పంటల పూర్తిగా దెబ్బతిని పొలాలలో నిలిచిన నీళ్ళలో లేలియాడుతున్న పనలు చూస్తూ రైతులు దిగాలుపడిపోతున్నారు.

తపాలేశ్వరపురంలో

తూర్పుగోదావరిజిల్లా అలమూరు తాలూకా కపిలేశ్వరపురంలో ఇటీవలటుపాన్ వల్లకురిసిన భారీవర్షాల ఫలితంగా అనేక చేటల్లో నీరు నిలిచిపోయి ప్రజా ఆరోగ్యానికి భంగకరంగా తయారైంది. ఈ విషయమై వి. డి. ఓ.కు, కలెక్టరుకు తెలియజేయడంజరిగింది దైర్యసేకి వెలిబుచ్చి చేయుట మరి ఇతరకార్యక్రమము ద్వారా నైనా నీరు వెళ్ళేటట్లుకార్యక్రమం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇంటి కూలిపోయినవారికి తగిన సహాయానికై కూడా విజ్ఞప్తి చేశారు

కాజగ్రామంలో

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని కాజ గ్రామంలో టుపాన్‌వల్ల జరిగిన వర్షాల మూలంగా పంటపొలాల్లోనీరు చాలాకాలం నిలుచు పైగా నిలిచివుంది. పనూరి ఎప్పుడుగా దెబ్బ తిన్నది. అక్కడక్కడా చేలకి దక్కేచోటులు లేవు.

వరుగ్రాసానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తున్నది. ఈ సంవత్సరంగా ప్రభుత్వం తగు సహాయక చర్యలు తైకొని వరి పంటకు సహాయక చర్యలు ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం భారీవర్షాలవల్ల చేలకి చేతికందివచ్చిన పంటలు నష్టపోయిన రైతులందరికి తక్షణ సహాయం అందించాలని తీర్మానించింది.

వేలాది ఎకరాల పంటపోగా గడ్డికూడాలేని భీమవరం తాలూకా

భీమవరం తాలూకా లోనరిగూడెంపాడు, పాలకోడేరు, కల్వపూడి, ఎండగండి తదితర గ్రామాలలో ఇటీవల సంభవించిన పెనుతుపానువల్ల రెండు దఫాలు సంభవించిన భారీవర్షాలవల్ల చేలలో ఎకరాలలో పంట చేతికందేటి దిక్కుకుండాపోలు పరుపులుప గ్రాసం లేకుండా కూడా మళ్ళిపోయింది.

వందలాది యింట్లు నేలమట్టమయ్యాయి. యింతనష్టం ఎప్పుడూ సంభవించలేదని అభిజ్ఞుల అంచనా.

పల్లపు ప్రాంతాలయిన దొంగసుండి, నాగిడిపాలెం, లోకలివ్వ, నాగేంద్రపురం చెయ్యాలివ్వ, పూసలమూరు, గర్రిలివ్వ, రెడ్డిచెరువు, గొల్లవానివివ్వ, దిర్వుపుర్రు, ఎలమర్రు, ఎన్నాకోడేరు, పెదకాపవరం, ఆకివీడు, బావాయిపాలెం, పాకాకోడేరు, ఎండగండి, నౌడూరు, కొణితివాడ, ఏరవాసరం, దేవపూడి, అన్నవరం, పిస్సాకోడేరు తదితర గ్రామాలలో పూర్తిగా పంట పొలాలు జలమయమయ్యాయి.

పంటపొలాల్లో నాటలు తిరుగుతున్నాయి కోసిన పనలన్నీ కుళ్ళిపోయి గింజలు రాలిపోయినవి. మిగిలినవి మొలకెత్తినవి, కోసినవి పైటు తేమలంటి కుళ్ళిపోయినందున యీకరానికి 150 యిచ్చినా పనపైట పడుతుంటేలేదు. మొత్తంగా నష్టం 50 శాతం ఉంటుంది.

తమకున్న అప్పులు వాయిదా చేయాలని, ఆర్థికంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే రుణాలు మంజూరుచేసి, తిరిగి సాగు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని రైతాంగం కోరుతున్నది.

తణుకు, నర్సాపురం తాలూకాల దైన్యస్థితి

ఎళ్ళపు గోదావరి జిల్లా, ఆచంట నర్సాపురం తాలూకాల్లో నక్కల్లంకలు పొంగి, కాలువ కిరువైపులగల చేలన్నీ జలమయమై పనలు కోసివుంచినవి కొట్టుకొనిపోయాయి.

ఇటీవలజరిగిన భారీవర్షాలవల్లమున్నెన్నడు లేనంతగా 95% కోసిన చేలలో యీ తాలూకాల్లో గ్రామాలకు అపారనష్టం కల్గింది. కొట్టుకొనిపోయిన పనలుపోగా మిగిలిన పనలు మొద్దగుల్లమైపు చేరవేయడానికి మొలలోతు నీరుండి చేరవేయుటకు విపరీత బస్తాలు భరించవలసి వస్తున్నదని దాళవా లేని చేలకు, జనుములు, మినుములు, పెసలు తల్లినిప పూర్తిగా నష్టమైనవని, మొందు వర్షాలు కొన్ని, మరల జరిగిన వర్షాలు కొన్ని రెండు దఫాలు విత్తనాలు నష్టమైనవని రైతులు అన్నారు.

ఏ రహదారిమీద చూసినా కుళ్ళిన గడ్డి పోగులు, అతికి పాడై నధాన్యం కనపడుతూ వున్న గింజలు అయితే ఒబ్బిడి చేసుకొనే ప్రయత్నంలో రైతాంగం పనులు వ్రావరం చేయడం జరిగింది. మార్టేరులో 400 ఎకరములు, నెల్లిపూడి 300 ఎకరములు, విల్లూరు 1100 ఎకరములు, భద్రేశ్వరం మురుగువాల్వల్లగత్సవరం, కుడుపు, పెనుగొండ, అమంచదేవ, బొనపల్లం, సడిపూడి పల్లపు ప్రాంతాల చేలు జలమయమై సముద్రంలా కనపడుతున్నవి. ఇంకా నీరు రావడానికి వారం రోజులైనా పడుతుందని రైతులు అంటున్నారు.

ఈ పరిస్థితిలో రైతులను ఆదుకోవడానికి, రెండవ పంటకు, పశువుల ధాన్యం ఎరువులు అప్పులు సప్లయిచేయాలని ఆల్ కలెక్టరు గారిక వినతిపత్రంలో రైతు సంఘం రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి యిచ్చారు.



కావలిలో కూలిపోయిన సాంఘిక సంక్షేమ హాస్టల్

వరదకుగురికాని గ్రామమంటూలేని ఏలూరు తాలూకా

కృష్ణా, గోదావరి కాల్వలకు చివరి తాలూకా అయిన ఏలూరు తాలూకాలో 43 డెల్టా గ్రామాలు. అందులో 15 కొల్లేరు గ్రామాలు, 20 కొల్లేరు డెల్టా గ్రామాలలో పాటు మొత్తం 144 రెవిన్యూ గ్రామాలలో గతనెల 25, 26 తేదీలలో వచ్చిన టుపానుల ల్లి రామిలేదు. తమ్మిలేరు, పుల్లివాగు, మొండికోడు, గుండేరు, గుర్రాలవాగు పగైరా చిన్న, పెద్ద అన్ని వాగులు ఉధృతంగా పచ్చి తాలూకాలో వరదకు గురిగాని గ్రామంటూ లేకుండా పోయింది

ఈ గ్రామాల్లో 20 శాతం మామిలో పనులు చేశారు. 40 శాతం పనిమీద వుంది. 35 శాతం నిలువుమీద వుంది. పెదపాడు, పాత ముప్పర్రు, మానూరు, పోణంగి, కొల్లేరు గ్రామాలు, కొల్లేరు బెల్టు గ్రామాలు, కొవ్వలి, పోటునూరు, దెందులూరు, గుండుగొలను, భీమడోలు పల్లిపూడు, పూళ్ళ పగైరా అనేకగ్రామాల్లో పనలు కొట్టుకొని పోవడం, నిలువులు మునిగి పోవడం, హడావుడిగా పనపనప్పలు గుంటలుసడి తడిసి భోవడం హృదయ విదారకంగా వుంది. గతీకూడా పనికొచ్చే స్థితిలో లేదు. నిలువులుకోస్తే రెల్లి అవరమితంగా కరిగిపోయింది 60 నుండి 80 శాతందాకా పంట నష్టం కనిపిస్తుంది.

కొల్లేరు.... కొల్లేరే....

ఇక కొల్లేరు గ్రామాలకు సంబంధించి పంట పూర్తిగానే పోయింది. చేపలు ఎట్టు కొని జీవించే ప్రజలు పరుంతామా అంతా కొట్టుకొని పోయింది.

కొల్లేరు తీర గ్రామాలకు కొల్లేరు పోటు తగిలి పల్లపు ప్రాంతాలన్నీ మునిగి పోయాయి. పాతవర్రు, జయపురము, కొండ్రుపాడు అనేకచోట్ల యిళ్ళలోకి నీరు పోయి గోడలుపడిపోయి యిళ్ళు ఖాళీచేస్తున్నారు.

కనుక పరిస్థితులను పరిశీలించుటకు గ్రామాలలో పర్యటిస్తున్న రెవిన్యూ అధికారులు రైతాంగాన్ని స్వయంగా కలుసుకొని పరిస్థితులను అంచనా చేయాలని ధాన్యం లేవి, శిస్తు రెమిషన్, రద్దు, అప్పులవసూళ్ళు వాయిదా వేయటంతో పాటు, అన్నివిధాలా సహాయక చర్యలతో రైతాంగాన్ని ఆదుకోవాలని ఏలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పులవర్తి విజయసారథి, రైతుసంఘ అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి వెంకట్రావు మధ్యే ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఫామిన్ కోడ్ రూల్సును పాటిస్తూ 10 బస్తాల అంచనా వరకు సెస్సులో సహా రెమిషన్ యివ్వాలని, డ్రైనేజి సెస్సు, బ్యారేజ్ కంట్రిబ్యూషన్‌ను యీ సంవత్సరానికి సస్పెండ్ చేయాలని, తక్కావీ రుణాలు షెడ్యూల్ బ్యాంకులనుండి, సహకార బ్యాంకులనుండి యిచ్చిన అప్పులు వాయిదావేసి, తర్వాత సాగుకు విరివిగా అప్పు లిప్పించాలని, నీటినిపూర్తిగా సప్లయి చేస్తూ, దాన్యా సాగుకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఎరువులు పూర్తిగా సప్లయి చేయాలని, దరలను వెంటనే అదుపులో పెట్టాలని, కృష్ణ, గోదావరి కాల్వలు మెరక చేసినందువలన వెంటనే వాటిని మరమత్తులు చేయించాలని, వ్యవసాయ కార్మికులు సాగుచేసిన బండర్లపై ఎవిక్షన్ ఉత్తర్వులు రద్దుచేసి, పంట తీసుకొనుటకు అవకాశం కల్పించాలని వారు కోరారు.

ఒక్క దెందులూరులో 6 వేల ఎకరాలు పూర్తిగా మునక

ఏలూరు తాలూకాలోని ఒక్క దెందులూరులో 7 వేల ఎకరాల సాగుభూమిలో 6 వేల ఎకరాలు పూర్తిగా నీట మునిగాయి. 3 వేల ఎకరాలు పనమీద వుంది. 1500 ఎకరాలు నిలువుసీగ వుంది. మరో 1500 ఎకరాలు చప్పలు చేశారు.

మొత్తం నష్టం రు. 50 లక్షలు దాకా వుంటుంది.

ఈ గ్రామ పంచాయితీలో 250 యిళ్ల నీట మునిగినందున ఖాళీ చేశారు.

ఈ గ్రామంలో మందరంవారిపేట, చిన మూలపర్రు, పెదమూలపల్లి, అలుగులగూడెం దొడ్డుపేట, అప్పారావుపాలెం, సత్యనారాయణపురంలలో మొలకలోతు నీరుంది.

వెంటనే అన్నిరకాల అప్పుల సహాయ వాయిదా వేయాలని, తిరిగి వ్యవసాయ కార్మికులకు అప్పులు ఇప్పించాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ సంపెంగ కృష్ణారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

కొప్పర్రు గ్రామంలో

ఏలూరు తాలూకా కొప్పర్రు గ్రామంలో 6000 ఎకరాలు వరిసాగు కాబడింది. ఈ నెల 25, 26 తేదీలలో వచ్చిన టుపానువల్ల రైతాంగానికి అపారమయిన నష్టం సంభవించింది. 1500 ఎకరాలలో మాత్రమే చప్పలు వేయటం జరిగింది. 2500 ఎకరాలుకోని పనమీద వున్నది. పనంతా నీటిలో కొట్టుకొనిపోయింది. 2000 ఎకరాలు నిలువు. అనగా కోయవలసి వున్నది. రెల్లు అపారంగాపెరిగిపోయి స్థితిలోవున్నది వాగులు సరిగా త్రవ్వనందువల్ల నీరు సరిగా కిందికి దిగుటలేదు. అనేక వాగులు ఏర్పడి కొల్లేరులోకి ప్రవహించుటవల్ల కొల్లేరు ఎదురుపోటు వచ్చి నీరు తగ్గుటలేదు. చప్పలు కూడా తడిసిపోయినవి.

ఈ గ్రామం పక్కనవున్న మొండికోడురేవు నిమిత్తం రు. 18 లక్షలు ఎస్టిమేటువేసి యున్నారు. కాని యింతవరకు మంజూరు కాలేదు. వెంటనే మంజూరుచేసి మొండికోడు త్రింద కంటా రేవు చేయాలని, అప్పులు వాయిదావేస్తూ రేవు రద్దు చేస్తూ పూర్తి రెమిషన్ యివ్వాలని రైతులు కోరుచున్నారు.

పెద్దాపురం తాలూకా ముక్కొల్లు గ్రామ చావిడిలోని దేవాలయం వరద నీటిలో చిక్కుకున్న దృశ్యం

పెద్దాపురం తాలూకా బూరుగుపూడి రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు

తిరిగి నాటేందుకు నారైనాలేని కొవ్వూరు తాలూకా రైతాంగం

ఇప్పటికి కొవ్వూరు తాలూకా మూడు తుపానుల తాకిడి తిన్నందున వర్జీనియా పొగాకు తోటలు మూడుసార్లు నాటవలసిన చేసినపనిని నాశనమగుటచే తిరిగి నాటుటకు నారుకూడా లేకుండా పోయింది. ఇది విధంగామిర్చితోటలుకూడ నాశనమయ్యాయి. గెలలు వేసిన అరటి తోటలు పూర్తిగా నేల మట్టమయ్యాయని, పరిసేలు రాళ్ళపుటుగు అనే కొవ్వాడ కాలవ, ఎర్రకాలువ వరదల వల్ల పాలా గ్రామాలలో కోసిన పనలు కొట్టుకు పోవడము, కోయకుండా వున్న పరిస్థితి వరదనీటిలో మునిగి కనపడకుండా వున్నది. వాగల్లు ఫారెస్ట్ హ్యాచరీ జోన్ ఏరియాలోవున్న చెరువు అంతా నేలమట్టమయిపోయి రెండువంతుల చేరకు నీరుకొట్టుకుపోయింది. కింగవరము, రావిమెట్ల, కంసాలిపాలెం, తాళ్ళపాలెం, చంద్రవరం గ్రామాలకాను, ఎర్రకాలువ, కొవ్వూరు కాలువల వరదనీటిలో పొలాలే గాక గ్రామాలలోని యిళ్ళుకూడ మునిగి వున్నాయి.

పరదనీటిపల్ల చంద్రవరం, బ్రిడ్జిగండి పడింది. వాగల్లు, నందమూరురోడ్డు, వాగల్లు పశివేదులరోడ్డు- వాగల్లు. మార్కండేపాడు రోడ్డు, పశివేదులు- చేములూరురోడ్డు గండ్లు పడ్డాయి. చెంద్యాల, కలవపర్రు, కొరుపల్లి, మునిపల్లె, జీడిగుంట, సమిశగూడెం, పుళుపోతుంపల్లి, గోనపరము, పద్దూరు, వంచలపర్రు గ్రామాలలో కోసిన పరిస్థితి అన్నీ చెంచు తడుగుల నీటిపై తేలిపోతున్నాయి. యీ గ్రామాలలోని వాణిజ్య పంటలన్నీ పూర్తిగా పాడయిపోయినవి.

కంపరపల్లి బ్రాహ్మణగూడెం, శింగనమప్పపురం గ్రామాలలో వరిపైరులు, వర్జీనియా పొగాకు తోటలు నాశనమయ్యాయి. నిడదవోలు, ఎర్రగూడెంరోడ్డు గండ్లుపడి బస్సురవాణానిలిచిపోయినది. చిన్నాయగూడెం గోపాలపురం పశ్చిమ గ్రామాలలో వర్జీనియా పొగాకు తోటలు ధ్వంసమయి రైతాంగానికి యిబ్బందికరమయి వున్నాయి.

ఇప్పటికి కొవ్వూరు తాలూకా మూడు తుపానుల తాకిడి తిన్నందున వర్జీనియా పొగాకు తోటలు మూడుసార్లు నాటవలసిన చేసినపనిని నాశనమగుటచే తిరిగి నాటుటకు నారుకూడా లేకుండా పోయింది. ఇది విధంగామిర్చితోటలుకూడ నాశనమయ్యాయి. గెలలు వేసిన అరటి తోటలు పూర్తిగా నేల మట్టమయ్యాయని, పరిసేలు రాళ్ళపుటుగు అనే కొవ్వాడ కాలవ, ఎర్రకాలువ వరదల వల్ల పాలా గ్రామాలలో కోసిన పనలు కొట్టుకు పోవడము, కోయకుండా వున్న పరిస్థితి వరదనీటిలో మునిగి కనపడకుండా వున్నది. వాగల్లు ఫారెస్ట్ హ్యాచరీ జోన్ ఏరియాలోవున్న చెరువు అంతా నేలమట్టమయిపోయి రెండువంతుల చేరకు నీరుకొట్టుకుపోయింది. కింగవరము, రావిమెట్ల, కంసాలిపాలెం, తాళ్ళపాలెం, చంద్రవరం గ్రామాలకాను, ఎర్రకాలువ, కొవ్వూరు కాలువల వరదనీటిలో పొలాలే గాక గ్రామాలలోని యిళ్ళుకూడ మునిగి వున్నాయి.

పరదనీటిపల్ల చంద్రవరం, బ్రిడ్జిగండి పడింది. వాగల్లు, నందమూరురోడ్డు, వాగల్లు పశివేదులరోడ్డు- వాగల్లు. మార్కండేపాడు రోడ్డు, పశివేదులు- చేములూరురోడ్డు గండ్లు పడ్డాయి. చెంద్యాల, కలవపర్రు, కొరుపల్లి, మునిపల్లె, జీడిగుంట, సమిశగూడెం, పుళుపోతుంపల్లి, గోనపరము, పద్దూరు, వంచలపర్రు గ్రామాలలో కోసిన పరిస్థితి అన్నీ చెంచు తడుగుల నీటిపై తేలిపోతున్నాయి. యీ గ్రామాలలోని వాణిజ్య పంటలన్నీ పూర్తిగా పాడయిపోయినవి.

కంపరపల్లి బ్రాహ్మణగూడెం, శింగనమప్పపురం గ్రామాలలో వరిపైరులు, వర్జీనియా పొగాకు తోటలు నాశనమయ్యాయి. నిడదవోలు, ఎర్రగూడెంరోడ్డు గండ్లుపడి బస్సురవాణానిలిచిపోయినది. చిన్నాయగూడెం గోపాలపురం పశ్చిమ గ్రామాలలో వర్జీనియా పొగాకు తోటలు ధ్వంసమయి రైతాంగానికి యిబ్బందికరమయి వున్నాయి.

విపరీతమయిన నష్టంసంభవించినది. అక్కివరం, వంగెడిగూడెం, పేరంపేట పంచాయితీ గ్రామాలు కూడా నీటిలో మునిగివున్నాయి.

కనుక ప్రభుత్వమువారు, జిల్లాపరిషత్తువారు పైన వివరించిన రోడ్లను తక్షణం రిపేరు చేయించగోరుతూ, ప్రభుత్వం వారిని కోరారు తాలూకాలు, అనేక రకములయిన రెవిన్యూ, లేని మినహాయింపులుచేస్తూ నష్టపడిన గ్రామాలన్నిటికి సబ్సిడీ మరియు రుణాశాకర్యములు, సత్వరం కల్పించి, సహాయ పడవలసిందిగాను, స్థానిక వాసన సభ్యుడయిన శ్రీ అళ్ళ హనుమంతరావు సమితిగూడెం జిల్లా కాంగ్రెసు ప్రసిడెంటు శ్రీ గద్దె రామ్మూర్తి, జిల్లాయువజనకాంగ్రెస్ ప్రసిడెంటు శ్రీ చేపూరి సూర్యనారాయణ రాజు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చేపూరి బద్రిరాజు విజ్ఞప్తి చేశారు.

మిర్చీ నారు కైదేశాటపడు బయలుదేరుతున్న బంగోలు రైతాంగం

వినుకొండ తాలూకా మెట్ట ప్రాంతాల్లో ఉరక లేసిన పైర్లు; వరికి తెగుళ్ళు

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలో ఈ సంవత్సరం మొదటి 6 నెలలు వర్షాలు లేనందున, వినుకొండ, అయినవోలు, పెద్ద దూదు, ఈపూరు పిర్కాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

మెట్ట పైరులయిన నత్త, జొన్నపూర్తిగా దెబ్బ తిన్నవి. తర్వాత నవంబరు 17 మొదలు 21 వరకు, తిరిగి 23 వ తేదీ మొదలు 26 వరకు తుపాను. అడిక వర్షాలవలన మెట్ట ప్రాంతాలలో ఉరకలేసిన పైర్లు దెబ్బ తిన్నాయి.

మాగాణి ప్రాంతమైన నాగార్జునసాగర్ ఏరియాలో వరికి దుంపతెగులుపడి 24 గ్రామాలకు వ్యాపించింది. ముఖ్యంగా కనుమర్లపూడి, కారంపూడి, శానంపూడి, రాచమంచి ప్రాంతాలలో దుంపతెగులు పట్టింది. గాలికి వరి పంగి నీళ్ళలో పడిపోయి వుంది. అందువల్ల ఎకరానికి 7 బస్తాల ధాన్యం దిగుబడి రావటం కనాకష్టమని రైతులు అందోళన చెందుచున్నారు.

పొగ మొక్కలకు గొంగళి పురుగు పట్టింది. వాణిజ్యపంటలైన ప్రత్తి, మిరపకు అడుసవల్ల తెగులు, నల్లమచ్చలు పట్టాయి. పూత, పిందె రాలిపోయి వాణిజ్య పంటలు పాడై పోయాయి. తోటలు ఉరకచేసినందున చేల ఎకరాలలో రైతులు నష్టపడ్డారు.

దియ్యం ధర 110 నుండి 199 రూపాయలకు పెరిగింది. వినుకొండలో కిలో దియ్యం 2. 0 పైసలు, గ్రామాలలో నూకలు కిలో రు 1.80 పైసలు అమ్ముచున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే గ్రామ గ్రామాన చౌక డిపోలు తెరచి దియ్యం ధర పెరగకుండా చూడాలని ప్రజలు కోరుచున్నారు. రైతులకు, వ్యవసాయ కూలీలకు బ్యాంకుల ద్వారా అప్పులు మంజూరు చేయాలని రైతులు కోరుచున్నారు.

మంటాడలో ముఖ్యమంత్రికి మెమొరాండం

నవంబరు నెలలో వరుసగా మూడు తుపానులు సంభవించిన తుపాన్ వల్ల కృష్ణాజిల్లాలోని పుయ్యూరు సమితిలోని మంటాడ, తాడంకి, గుమడాల గ్రామాల్లో సంభవించిన నష్టాల పైన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇటీవల విజయవాడ నుండి వల్లపల్లి వెళుతున్న సందర్భంగా మార్గంలో అయినవల్లి మండాడ వద్ద రైతులు మెమొరాండం సమర్పించారు.

మెమొరాండం సమర్పించిన వారిలో శ్రీయుతులు పులిబా రంగారావు, చేదుగ నారాయణరావు, కె. సూర్యనారాయణ రకిపాటి కృష్ణారావులున్నారు. ముఖ్యమంత్రి వెంట విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు, కొత్తా జిల్లాల అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీమతి భవనం జయప్రద తదితరులు వున్నారు.

విజయనగరం తాలూకా రైతు సంఘం విజ్ఞప్తి

విజయనగరం తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పంటలు పోయిన రైతులకు రుణాలిప్పించాలని, గంట్యాడ, పెదగ్రంటి చెరువులకు నీరు వదిలి పంటలు కాపాడాలని, మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, ఎత్తుగ్రామం అందజేయాలని, విజయనగరం తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి శ్రీ మొరపోతు అప్పారావు అధ్యక్షత వహించారు. రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఎస్.నారాయణరావు రైతుపరిస్థితులను వివరించారు. శ్రీయుతులు జయంతి రామలక్ష్మణమూర్తి, సుంకర నారాయణప్పడు, ఎస్. నారాయణరావు, శ్రీఎం. అప్పారావులు ప్రసంగించారు.

దివి తాలూకాలో రెవిన్యూ మంత్రి శ్రీ పి. పరసారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావులు ఈ నెల 25 న పర్యటించి తుపాను వల్ల జరిగిన నష్టాలను తెలుసు చున్నారు. తల్లపల్లి, అవనిగడ్డలలో రైతులు తదితరులు మెమొరాండాలు యిచ్చారు. తోసనపల్లులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు నష్టాల వివరాలను వారికి తెలిపారు. మెమొరాండం ఇచ్చిన వారిలో శ్రీయుతులు ఈడ్పుగంటి సుబ్బారావు, కె. కె. పెదుబ్బు తదితరులు వున్నారు.

సుంకేసుల పట్టణ చేనేత కాంగ్రెస్ వినతి

భారీవర్షాల ఫలితంగా చేనేత పనివారు ఇండ్లు, పనిముట్లు పోయి దారిదాపులు పడుతున్నారు. తయారైన బట్టలు విడుదల గాక సహకార సంఘాలలో నిల్వవుండుట వలన పనివారు నానా ఇబ్బందులకు గురికావలసి వచ్చింది. ఈ పరిస్థితుల్లో తగినసహాయం చేయుకోవాలని గుంటూరు పట్టణ చేనేత కాంగ్రెస్ వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

కడప జిల్లాలో

ఇటీవల తుపాన్ వల్ల కురిసిన భారీ వర్షాల మూలంగా కడప జిల్లాలోని రాజంపేట పట్టణంలో 150 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. మామూలు పొర తుపానికి అంతకాయం కలిగింది.

రాజంపేట తాలూకాలోని అనేక పెద్ద చెరువులన్నీ ఉధృతంగా పొంగి పొరలినట్లు సబ్ కలెక్టర్ బుబారి తానికి కృష్ణమూర్తి తెలిపారు. అనేక ప్రదేశాల్లో నీరు నిలిచి కమ్యూనికేషన్లు నిలిచిపోయా యన్నారు. కొన్ని చెరువులు గండ్లు పడే విధంగా వున్నాయని కూడా తెలిపారు. నిరాశ్రయులైన వారు 6 కిలో మీటర్ల దూరానగల అన్నమయ్య దేవాలయానికి వెళ్ళారు.

విలేకరులకు గమనిక

తుపాను బీభత్సానికి సంబంధించిన వార్తలు, ఫోటోలు, సహాయ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సేకరించి తక్షణం పంపగోరాం.

—సంపాదకులు.



సిగరాయి కొండవద్ద వరదవల్ల వాహనాల రవాణా నిలిచిపోయిన దృశ్యం

బంగ్లాదేశ్ ఆకస్మిక రాజకీయ పరిణామాలు

కొందకర్ అహ్మద్‌తో సహా 11 మంది రాజకీయ నాయకుల అరెస్టు

ఢాకా, నవంబరు 30

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు కొందకర్ ముస్తక్ అహ్మద్, పార్లమెంటు మాజీ స్పీకర్ అబ్దుల్ మాలిక్ ఉకిల్‌లను మరో తొమ్మిదిమంది రాజకీయ నాయకులను నిన్న అరెస్టుచేసినట్లు నేటి సాయంత్రం అధికార వర్గాలు తెలియజేశాయి.

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నందువల్ల వారిని అరెస్టు చేయడం జరిగిందని వారిలో కొంతమందిపై అవినీతి ఆరోపణలు కూడా చేయబడ్డాయని అధికార వర్గాలు వెల్లడించాయి.

బంగ్లా పైన్యాధికారి, డిప్యూటీ ప్రధాన మార్షల్ అధికారి, మేజర్ జనరల్ జియావుర్ రహమాన్‌ను గతరాత్రి ఒక అధ్యక్షుని పుత్రుడ్వారా చీఫ్ మార్షల్‌లా అధికారిగానియమించడానికి ముందు ఈ అరెస్టులు జరిగాయి.

అరెస్టు చేయబడిన రాజకీయ నాయకులలో కొందకర్ ముస్తాక్ అహ్మద్ నాయకత్వాన నూతనంగా స్థాపించిన డెమొక్రటిక్ లీగ్‌కు చెందిన నలుగురు, బంగ్లాదేశ్ అవామీలీగ్‌కు చెందిన ఆరుగురు: నేషనల్ అవామీపార్టీ (ముజఫర్ గ్రూప్)కి చెందిన శ్రీమతి మాతియా చౌదరి వున్నారు.

కొందకర్ అహ్మద్‌తోపాటు ఆయన డెమొక్రటిక్ లీగ్‌కు చెందిన మాజీమంత్రులు షా మొజిమ్ హుస్సేన్, కె. ఎం. ఒబాయ్‌దుర్ రహమాన్, బెంగాలీ దినపత్రిక ఇత్తిఫాక్ సంపాదకవర్గ అధ్యక్షుడు మొయినుద్దీన్ హుస్సేన్‌లను అరెస్టు చేశారు.

ఉకిల్‌తోపాటు అవామీలీగ్‌కు చెందిన షేఖ్ సబీర్ చౌదరి పార్టీ కార్యాలయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి మాలిక్ తలుక్‌దార్, రఫీఉద్దీన్ భుయాన్, సలావుద్దీన్ యూసుఫ్, ముజఫర్ హుస్సేన్ పట్టులు అరెస్టు చేసిన వారిలో వున్నారు.

గత సంవత్సరం ఆగస్టు 15 న జరిగిన కుట్ర అనంతరం కొందకర్ ముస్తక్ బంగ్లా అధ్యక్షుడయ్యారు. ఈ కుట్రలో అప్పటి అధ్యక్షుడు షేఖ్ ముజిబుర్ రహమాన్ మరి కొందరు నాయకులను హత్యచేయడం జరిగింది.

అనంతరం నవంబరు 6 వ తేదీన జస్టిస్ ఎ. యం. సయీదు అధ్యక్షుడయ్యే పక్షం మూడు నెలలపాటు కొందకర్ అధ్యక్షునిగా కొనసాగాడు.

కొందకర్ మొదట షేఖ్ ముజిబుర్ సహచరుడు. బంగ్లా విముక్తి అనంతరం 1974 నుండి ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు. షేఖ్ ముజిబ్‌ను వ్యతిరేకంగా కుట్ర జరిపే నాటికి కూడా కొందకర్ ముస్తక్ ముజిబ్ ప్రభుత్వంలో విదేశ వాణిజ్యశాఖ మంత్రిగా బంగ్లాదేశ్ కృషిక్ శ్రామిక అవామీ లీగ్ ఉపాధ్యక్షునిగా వున్నారు.

అర్మేనియా రిపబ్లిక్ ప్రధాని మృతి

మాస్కో, నవంబర్ 30

అర్మేనియా రిపబ్లిక్ ప్రధానమంత్రి గ్రిగొరి అర్జుమన్యన్ గత అదివారం మృతి చెందినట్లు సోవియట్ అధికార వార్తా సంస్థ టాస్ తెలియచేసింది.

భారత్ - జి.డి.ఆర్. సదవగాహన

జి.డి.ఆర్. వాయకుని వెల్లడి

బెంగుళూరు, నవంబరు 30

భారత్-జి. డి. ఆర్. ప్రజల మధ్య మంచి సదవగాహన వుందని, "భారత ప్రజలకు తోడ్పాటుగా ఎల్లప్పుడూ మేము నిలబడతాం" అని జి. డి. ఆర్. నేషనల్ ప్రజలు, జాతీయ మండలి అధ్యక్షులు వార్నర్ కిర్చోఫ్ నేడిక్కడ అన్నారు.

కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రాలయంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, మరో గతితై తీసుకుంటున్న చర్యలు పూర్తిగా అర్థంచేసుకోవడాన్ని తమ దేశం కొనసాగిస్తుందని అన్నారు.

జి. డి. ఆర్. ప్రయోజనాలకు భారత ప్రజలు తోడ్పాటు యిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెల్పారు.

"అలీన దేశాల ఉద్యమంలో భారత్ తీసుకొన్న వైఖరిని మేము హర్షిస్తున్నాం" అని కూడా అయనన్నారు.

కొందరోలో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సభ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రసంగాలను మేము పూర్తిగా ఆమోదిస్తున్నామని ఆయనన్నారు.

అంతకు ముందు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ యల్. టి. కరేల్ స్వాగతం చెప్పారు.

లెబనాన్‌లో లిబియా సైన్యాల ఉపసంహరణ

ట్రిపోలి, నవంబర్ 30

లెబనాన్‌కు పంపిన తమ సైన్యాలను ఉపసంహరించుకుంటున్నట్లు లిబియా నిన్న ప్రకటించింది.

లెబనాన్ లేక పాలస్తీనా ప్రజలకు అడ్డంగా వుండరాదనే అభిప్రాయంతో యీ చర్య తీసుకున్నట్లు లిబియా ప్రభుత్వం తెలిపింది.

లెబనాన్‌లో యీ సంవత్సర వేసవిలో ఏర్పాటుచేయబడిన శాంతి పర్యవేక్షకదళం స్వభావం యీ నెల కైరోలో జరిగిన అరబ్ శిఖరాగ్ర సమావేశానంతరం అడ్డంగా తయారయిందని లిబియా విదేశాంగశాఖ ప్రకటించింది.

సిరియా సైన్యాలతో శాంతి పర్యవేక్షక దళాల సంఖ్యను ఎనిమిది రెట్లు పెంచాలని శిఖరాగ్ర సమావేశం నిర్ణయించింది.

పాకిస్తాన్‌కు బ్రిటన్ విమానాలు

పెషావర్, నవంబర్ 30

పాకిస్తాన్‌కు జోగర్ యుద్ధ విమానాలను సరఫరాచేసే అంశంపై చర్చించేందుకు బ్రిటిష్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ ప్రతినిధివర్గం నేడిక్కడకు చేరుకున్నది.

ఆమెరికాయుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా బ్రిటన్ యుద్ధ విమానాలను కొనుగోలుచేయాలనే అస్క్తిరా పాకిస్తాన్‌కున్నది.

పాకిస్తాన్‌కు 110-ఎ-7 శ్రేణిక రకం దాంబర్లను అమ్మేందుకు అమెరికా రక్షణ శాఖ అంగీకరించింది. అయితే యీ అమ్మకాలను పార్లమెంట్ ఆమోదించవలసి వున్నది.

రికార్డు స్థాయిలో గోధుమపంట

లండన్, నవంబరు 30

ఈ సంవత్సరం ప్రపంచంలో గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకోనున్నదని అంతర్జాతీయ గోధుమ మండలి నిన్నఇక్కడ తెలియజేసింది.

ఈ సంవత్సరం గోధుమ ఉత్పత్తి 40.95 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు జరుగగలదని పేర్కొంది.

గతంలో ప్రపంచ గోధుమ ఉత్పత్తి రికార్డు 37.1 కోట్ల టన్నులు. 1973లో ఈ రికార్డు నెలకొల్పబడింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 5.74 కోట్ల మెట్రిక్ టన్నుల గోధుమపంట అధికంగా పండింపబడింది.

1976 లో అహార ధాన్యాల ఉత్పత్తి 22 కోట్ల టన్నుల మేరకు వుండగలదని సోవియట్ యూనియన్ ప్రకటించడంతో తమ గత అంచనాలను సవరించినట్లు అంతర్జాతీయ గోధుమ మండలి తన నివేదికలో పేర్కొంది. సోవియట్‌లోని అహార ధాన్యాల ఉత్పత్తిలో 10 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు గోధుమలు వుంటాయని ఈ మండలి అంచనా.

అర్జెంటైనా కూడా తమ దేశంలో ఈ సంవత్సరం 12 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు గోధుమ పంట పండిందని ప్రకటించడం కూడా తమ గత అంచనాలను సవరించుకొనేందుకు ఒకకారణమని ఈమండలి తెలిపింది.

బహుళార్థ సాధక పెట్రోల్ పంప్

తిరువనంతపురం, డిసెంబరు 30

ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోగల తమిళనాడులోని పరిధాలే గ్రామంలో మొట్టమొదటి బహుళార్థ సాధక పెట్రోల్ పంపును భారత్‌రిఫైనరీస్ ప్రవేశపెట్టింది.

ఈ సంవత్సరంలోనే తమిళనాడులో యిటువంటి 20 పంపులను రిఫైనరీస్ ప్రవేశపెట్టనున్నది అధికార ప్రతినిధి అన్నారు.

కంట్రోలుబట్టు, రసాయనిక ఎరువులు, వ్యవసాయోపకరణ వస్తువులు, పరికరాలు, కుటుంబ నియంత్రణ సాధనాలు, పండులు తదితర సామాన్య మానవునికి ఉపయోగకరమైన వస్తువులను ఈపంప్ సప్లయిచేస్తుంది. ఈ గ్రామానికి చెందిన దాదాపు 15 వేల మంది దీనివల్ల ప్రయోజనం పొందుతారు.

జాతీయ సమైక్యతకు కృషి

రాష్ట్రపతి ఉద్బోధ

నాగాంగ్, నవంబర్ 30

జాతీయ సమైక్యతకు, దేశం త్వరితగతిని అభివృద్ధి చెందుటకు హింసాయుత చర్యలకు పాల్పడని ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

వివిధ సమస్యల పరిష్కారానికి అభివృద్ధిని జరుపుకొనే విధంగా ఘర్షణలకు దిగకుండా ప్రజలు, పాలనాయంత్రాంగం కృషి కృషి కలిసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు.

నాగాంగ్ జిల్లాలో రాష్ట్రపతి 5 గంటలు పర్యటన జరిగిన సందర్భంగా జరిగిన పౌర సన్మాన సభలను, నాగాంగ్ బార్ అసోసియేషన్‌లను, జమాయత్ ఉల్-ఉలేమా 12 వ మహాసభలను, స్కౌట్ అసోసియేషన్ సభలలను ప్రసంగించారు.

హంగరీ ప్రతినిధి మహ్లాడుతూ ఆగ్నేయ ఆసియా ప్రాంతం ఒక ప్రత్యేకమయిన ఖండం కాదని, ఆసియాలోని యితర ప్రాంతాలనుండి వేరుచేసి చూడరాదని చెప్పారు.

భారత పర్యటనకు శ్రీ బ్రిజేష్ మిశ్రా మాట్లాడుతూ ఈ విషయంలో ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకున్న ఉపమానం లేకపోయిందన్నారు.

అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయడంపై ఆ ప్రాంత దేశాల మధ్య వున్న విభేదాలు తొలగి పోలేదని, అటువంటి పరిస్థితిలో ప్రధాన కార్యదర్శిని యిందులో యిరికించడం అసహనంగా సమయాన్ని వృథా చేయడమే కాగలదని చెప్పారు.

జాతీయ సమైక్యతకు కృషి

రాష్ట్రపతి ఉద్బోధ

నాగాంగ్, నవంబర్ 30

జాతీయ సమైక్యతకు, దేశం త్వరితగతిని అభివృద్ధి చెందుటకు హింసాయుత చర్యలకు పాల్పడని ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

వివిధ సమస్యల పరిష్కారానికి అభివృద్ధిని జరుపుకొనే విధంగా ఘర్షణలకు దిగకుండా ప్రజలు, పాలనాయంత్రాంగం కృషి కృషి కలిసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు.

నాగాంగ్ జిల్లాలో రాష్ట్రపతి 5 గంటలు పర్యటన జరిగిన సందర్భంగా జరిగిన పౌర సన్మాన సభలను, నాగాంగ్ బార్ అసోసియేషన్‌లను, జమాయత్ ఉల్-ఉలేమా 12 వ మహాసభలను, స్కౌట్ అసోసియేషన్ సభలలను ప్రసంగించారు.

హంగరీ ప్రతినిధి మహ్లాడుతూ ఆగ్నేయ ఆసియా ప్రాంతం ఒక ప్రత్యేకమయిన ఖండం కాదని, ఆసియాలోని యితర ప్రాంతాలనుండి వేరుచేసి చూడరాదని చెప్పారు.

భారత పర్యటనకు శ్రీ బ్రిజేష్ మిశ్రా మాట్లాడుతూ ఈ విషయంలో ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకున్న ఉపమానం లేకపోయిందన్నారు.

పాకిస్తాన్ ప్రతిపాదనకు భారత్ వ్యతిరేకత

అణ్వాస్త్రరహిత మండలం ఏర్పాటుపై ఐ. రా. స రాజకీయ కమిటీలో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 30

అగ్నేయాసియాలో అణ్వాస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ ప్రతిపాదనను వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి రాజకీయ కమిటీ సమావేశంలో భారతదేశం ఓటు చేసింది.

అటువంటి అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటులో భారతదేశం పాల్గొనబోదని స్పష్టీకరించడం జరిగింది.

అసియాలోని తగిన ప్రాంతంలో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆ ప్రాంత దేశాల నుండి రావాలనేది గత సంవత్సరం జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని భారత్ పునరుద్ఘాటించలేదు.

పాకిస్తాన్ తీర్మానానికి వ్యతిరేకంగా భూటాన్ ఓటు చేయగా బర్మా, మంగోలియా ఓటింగ్‌లో పాల్గొనలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక, వైశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. మొత్తం 84 దేశాలు అనుకూలంగా ఓటుచేయగా 42 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఓటింగ్‌లో పాల్గొనని దేశాలలో సోవియట్, అమెరికా, బ్రిటన్ ఫ్రాన్స్ ఉన్నాయి.

పాకిస్తాన్ తీర్మానం ఆమోదించినంత మాత్రాన పెద్ద మార్పేమి రాదని పరిశీలకులు తెలియజేశారు.

అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనయితే చేయడం జరిగిందిగాని అందుకొరకు ప్రయత్నాలంటూ జరగలేదని చర్చలో పాల్గొన్న సంస్థుంగా ఓటింగ్‌లో పాల్గొనని ఫిన్లాండ్, హంగరీ, యుగోస్లావియా ప్రతినిధులు అన్నారు.

హంగరీ ప్రతినిధి మహ్లాడుతూ ఆగ్నేయ ఆసియా ప్రాంతం ఒక ప్రత్యేకమయిన ఖండం కాదని, ఆసియాలోని యితర ప్రాంతాలనుండి వేరుచేసి చూడరాదని చెప్పారు.

భారత పర్యటనకు శ్రీ బ్రిజేష్ మిశ్రా మాట్లాడుతూ ఈ విషయంలో ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకున్న ఉపమానం లేకపోయిందన్నారు.

నెలకు 45 వేల వాచీల ఉత్పత్తి

శ్రీనగర్ హెచ్. యం. టి. పథకం

శ్రీనగర్, నవంబర్ 30

ఇక్కడకు సమీపానగల జైన్‌కోట్‌లోని హిందుస్థాన్ మిషన్ టూల్స్ యూనిట్‌వచ్చే నాలుగునెలల్లో రెటింపుపుపైగా వాచీలను ఉత్పత్తి చేయడానికి పథకం వేసుకుంది.

ప్రస్తుతం నెలకు 22 వేల వాచీలను ఉత్పత్తి చేస్తున్నదని వచ్చే సంవత్సరం మార్చి చివరకు 45 వేల వాచీలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

తుపానుబాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 30

దేశాభిమానులు, స్వాతంత్ర్యసమర యోధులు సంఘం అధ్యక్షులు, డైరెక్టర్ శ్రీ కాదగడ్డ మధుసూదనరావు, శ్రీ వల్లభనేని రామప్రహ్మం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తుపాను, అధిక వర్షాలవల్ల ఆంధ్రప్రదేశ్ రైతాంగం అపార నష్టాలను ఎదుర్కొనవలసి వచ్చిందని, ఉల్లాలో 25 మంది చనిపోవడం పశువులు చనిపోవడం జరిగిందని ఆ ప్రకటనలో తెలియచేసి తుపాను బాధితులను పామరుతాతిని తెలియచేశారు.

ముఖ్యమంత్రి లెప్రసీ కరణ రద్దు, పన్నుల వసూళ్ల నిలుపుదలచేస్తూ చేసిన ప్రకటనను వారు హర్షం వెలిబుచ్చారు.

ప్రధాని ప్రకటించిన ప్రత్యేక సహాయం రు. 3 లక్షలు చాలదని ఇంకా ఎక్కువ సహాయం చేయాలని కూడా ఆ ప్రకటనలో కోరారు.

మోటారు సైకిళ్ళు నడిపేవారికి శిరస్త్రాణాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబర్ 30

మోటారు సైకిళ్లు, స్కూటర్లు మోపెడ్‌లు నడిపేవారు డిసెంబరు 15 వ తేదీ నుండి తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించవలసి వుంటుంది.

ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కృష్ణాజిల్లాలో దీనిని ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ డి. వి. యల్. యస్. మూర్తి ప్రకటించారు. దీనిని ఉల్లంఘించినవారికి దాదాపు రు. 100 జరిమానా విధించే అవకాశం వుందని ఆర్. టి. ఓ. శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

ధరల పెరుగుదల నిరోధానికి చర్యలు

ప్రభుత్వ నిర్ణయంపై మీర్ ఖాసిం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 30

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల సరఫరా అమలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర పౌర సరఫరాల, సహకార శాఖమంత్రి శ్రీ సద్దాం మీర్ ఖాసిం నేడు పునరుద్ఘాటించారు.

సహకార మూలధన పరిశ్రమ అఖిల భారత సమావేశం ముగింపు అనంతరం సిలేరులో మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యపై సానుకూల వైఖరితో లేదని, ధరల మార్పులపై ఒక నెమ్ము చేసి పుంటదని చెప్పారు. ధరల పెరుగుదలను దాటిపోకుండా నిరోధించడానికి ప్రభుత్వాలకు తెలుసునని, వాటిని అదుపులో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని శ్రీ ఖాసిం అన్నారు.

ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలిపారు.

ధరల పెరుగుదలకు దారితీసే వివిధ కారణాలను విశదీకరిస్తూ విదేశీమారక ద్రవ్యనిల్వల పరిస్థితి సంతృప్తికరంగా వున్నందున అవసరమైనన్నుడు అవసర పదార్థాలను దిగుమతి చేయవలసిందిగా ప్రభుత్వం వెనుకాడదని ప్రకటించారు.

నూనె విత్తనాల పరిశ్రమలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించిన సమావేశం పరిశ్రమలు తమ సహకార స్వభావాన్ని కాపాడుకోవాలని, ఉత్పత్తి దారులను మంచి ధరలు అందించే విధానాలను చేపట్టాలని, వినియోగదారులకు సహకార మయిన రేట్లకు నూనెలను సరఫరాచేయాలని సమావేశం సిఫార్సుచేసింది.

సహకార నూనె పరిశ్రమల చేనేజింగ్ డైరెక్టర్లను అధునికీకరణ చేయవలసిన అవసరాన్ని సమావేశంలో గుర్తించారు. నూనె ఉత్పత్తుల ధరలను తగ్గించేందుకు గల అవకాశాలను సమావేశం క్షుణ్ణంగా పరిశీలించింది.

భూగర్భ శాస్త్ర సమగ్రాభివృద్ధి

శ్రీ నూరుల్ హసన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 29

భూగర్భ శాస్త్ర సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని 70 కి పైగా ప్రతినిధులు హోజరయిన వ్రత్తరమ భారత భూగర్భ శాస్త్ర మహాసభకు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులపాటు జరిగే సదస్సుకు శ్రీ నూరుల్‌హసన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

భూమిలో నిక్షేపాలు వున్నాయని తెలియడం మాత్రమే భూగర్భ శాస్త్ర లక్ష్యంగా వుండకూడదని దానికి యితర సామాజిక శాస్త్రాలతో సమన్వయం వుండాలని ఆయన అన్నారు.

దీని సమగ్రాభివృద్ధిని మనం కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాల పాత్ర భూగర్భ శాస్త్ర నిపుణులను తయారు చేయడంగా మాత్రమే వుండకూడదు వారిలోక్షణం యింకా విస్తృత మైనదిగా వుండాలి. పరిశోధనలపై కేంద్రీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాసభకు అధ్యక్షత వహించిన భారత భూగర్భ సర్వేశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ఎ. జి. ఠంగ్రాన్ తమ ప్రసంగంలో భూగర్భ క్షేత్రంలో ఎదురౌతున్న పలు సమస్యల పరిశోధనకు ప్రత్యేకంగా ఒక పరిశోధన అయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రు. 9.15 కోట్లు మంజూరు

గ్రామీణ విద్యుదీకరణ సంస్థకే

న్యూఢిల్లీ, నవంబరు 30

13 రాష్ట్రాలలో 31 కొత్త ప్రాజెక్టులను గ్రామీణ విద్యుదీకరణ సంస్థ రు. 9.15 కోట్లు రుణ సహాయాన్ని మంజూరు చేసింది.

దీనితో గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరుచేసిన రుణం రు. 6 31 కోట్లకు పెరిగింది.

ఇప్పుడు మంజూరు చేసిన ప్రాజెక్టుల వలన 1688 గ్రామాలకు, 68 0 వ్యవసాయ పంపు సెట్లకు, 1160 చిన్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది.

ఈ కొత్త పథకాలలో సహా ఇంతవరకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ 21 రాష్ట్రాల్లో లక్ష గ్రామాలకు, 8 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది.

మృతుల సంఖ్య 39 కి పెరుగుదల

తమిళనాడు పరవల్లో

మద్రాసు, నవంబరు 30

గతవారం సంభవించిన పరవళ్లమూలంగా మద్రాసు నగరంలోను, తమిళనాడు ఉత్తర జిల్లాలలోను మృతిచెందినవారిసంఖ్య 39 కి పెరిగిందని రాష్ట్ర ప్రధాన కేంద్రానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

మద్రాసు నగరంలో మృతి చెందిన 27 మందిలో 16 మంది పరవ నీటిలో మునిగిపోయి, అడుగుకు కిడ్యుద్ఘాతంవల్ల, అయిదుగురు గోడలు కూలడం చేత మృతి చెందారు.

చెంగల్పట్టు జిల్లాలో ఏడుగురు, ఉత్తర ఆర్కాటు జిల్లాలో అయిదుగురూ మరణించారు.

మద్రాసులో పరవ తాకిడికి గురయిన మూడు లక్షల మందిలో 50 వేల మంది యింకా నిరాశ్రయులే తమ దాదాపుగానే వున్నారు.

సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ కె. ఆర్. షెహాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ నిరాశ్రయులయ్యి వున్నవారికి 3 లక్షల లీటర్ల పాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

భవనాలు కూలిపోవడంపై నివారణ కమిటీ

ఇటీవల సంభవించిన పరవలకు పాత్తూర్ పట్టణంలో పలు అంతస్తుల భవనం, గృహ నిర్మాణ సంస్థ, మరికొన్ని భవనాలు నిర్మాణం సంస్థ ఈ సముదాయంలో నూరు మూడు భవనాలు ధ్వంసం కావడంపై విచారణ జరిపేందుకు తమిళనాడుప్రభుత్వం ఒక విచారణ కమిటీని నియమించింది.

రిటైర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ కె. కె. నందియార్ ఈ కమిటీకి అధ్యక్షులుగా నియమించబడ్డారు.

వరదలకు అవకాశంవున్న ఆ ప్రాంతంలో ఈ భవనాలను నిర్మించడానికి దారి తీసిన కారణాలను, ఇందులోగల లోపాలను దాన్నుంచి నిర్ణయించడం ఈ కమిటీ విచారణలో ప్రధాన అంశాలుగా వున్నాయి.

ఈ కమిటీ నివేదిక డిసెంబరు 31 నాటికి అందచెయ్యాలని కోరడం జరిగింది.

పాలేరులో లంచం తీసుకున్న అధికారి అరెస్టు

మద్రాసు, నవంబర్ 30

మదురై పట్టణ పట్టణ అభివృద్ధి సంస్థ ఎస్టేట్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలోని అసిస్టెంట్ శ్రీ పి. ఎస్. హరిదాస్‌ను నిమిషాలు, అనిశి నిరోధక శాఖ మదురై అధికారులు అరెస్టు చేశారు.

పట్టణ అస్తుల పన్ను వసూలు విషయంలో మదురైకి చెందిన శ్రీ సల్లముత్తు విశ్వనాథం నుండి నవంబర్ 20 న రు. 100 లంచం తీసుకున్నందుకు అరెస్టు చేయడం జరిగిందని ఒక అధికార ప్రకటన తెలిపింది.

నవంబరు 26 నుండి 28 వరకు అమలాపురంలో జరిగిన నార్త్ ఇండియన్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్పులో రన్నర్స్‌గా నిల్చుకున్న ఆంధ్ర జూనియర్ బాయర్ కబడ్డీ జట్టు : బాయ్స్‌నుబాటు ఎకమనుంచి, సి. హెచ్. పద్మరాజు (కెప్టెన్), ఎస్. వాగేశ్వరరావు (కోచ్), జి. ప్రభాకరరావు (మేనేజరు) యితర జట్టు సభ్యులు.

ఇంటర్నేషనల్ జట్టు కెప్టెన్‌గా వాడేకర్

లాహోర్, నవంబరు 30

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తారని నేడిక్కడ ప్రకటించబడింది.

పాకిస్తాన్‌లో ఈనెలకు ఒకరోజు పోటీలలో మొదటి పోటీకి ఇంటర్నేషనల్ జట్టుకు వాడేకర్ నాయకత్వం వహించిన ఆస్ట్రేలియాకు చెందిన కిత్ మిల్లర్‌కు తమ భాధ్యతను వాడేకర్‌కు అప్పగించారు. తిరిగి ప్రస్తుతం రేపు సుక్కుర్‌లో ప్రారంభం కానున్న అయిదవ పోటీకి వాడేకర్ నాయకత్వంవహిస్తారు.

మిర్‌పూర్, కరాచీలలో జరగనున్న ఆరవ, ఏడవ పోటీలలోనూ ఇంటర్నేషనల్ జట్టుకు వాడేకర్ నాయకత్వం వహిస్తారు.

బ్రియల్లీ, ఫ్లెచర్ సెంచరీలు

యం. సి. సి. చే 345/2 పరుగులు

పూనె, నవంబరు 30

పశ్చిమ మండలం - యం. సి. సి. జట్ల మధ్య యిక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో నేడు రెండవరోజు అట ముగిసే సమయానికి యం. సి. సి. జట్టు రెండు వికెట్ల నష్టానికి 345 పరుగులు చేసింది.

యం. సి. సి. బ్రైట్ - కెప్టెన్ జె. ఎన్. బ్రియల్లీ 194 పరుగులుచేసి అవుటయ్యాడు. కీప్ ఫ్లెచర్ కూడా 118 పరుగులతో సెంచరీచేసి స్కోరింగ్ చార్టింగ్‌లో అవుటయ్యాడు. అంతకు ముందు ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ డెన్నిస్ ఎమిస్ బ్యాటింగుతో 29 పరుగులు చేసిన అనంతరం అవుటయ్యాడు.

పశ్చిమ మండలం జట్టు తరఫు మొదటి ఇన్నింగ్స్‌లో నిన్న 257 పరుగులు చేసింది.

కృష్ణాజిల్లా అథ్లెటిక్ సెలక్షన్స్

విజయవాడ, నవంబర్ 30

డిసెంబర్ 10, 12 తేదీలలో గుంటూరులో జరుగనున్న అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలలో పాల్గొనే కృష్ణాజిల్లా అథ్లెటిక్ బృందాన్ని ఎన్నిక చేసేందుకు డిసెంబర్ 5 వ తేదీన విజయవాడ మున్సిపల్ స్టేడియంలో సెలక్షన్స్ జరుగుతాయి.

ఆంధ్ర యూనివర్సిటీ అథ్లెటిక్ జట్టు ఎన్నికలు

విజయవాడ, నవంబరు 30

డిసెంబరు చివరివారంలో చెన్నపట్నం హిందూ యూనివర్సిటీ వారధానాలో జరిగే అఖిలభారత అంతర్ యూనివర్సిటీ అథ్లెటిక్ పోటీలలో పాల్గొనే ఆంధ్ర యూనివర్సిటీ జట్టు ఎన్నికలను నిర్వహించేందుకు విజయవాడ అస్వీకాస విజయవాడలో మున్సిపల్ స్టేడియంలో డిసెంబరు 8 వ తేదీన జరుగుతాయి.

పాల్గొనే వారందరూ 7 వ తేదీ సాయంత్రం 6.0 గంటల మధ్య నిర్వాహక కార్యదర్శి ప్రిన్సిపాలు తెలియచేయాలి.

1978 లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రజతోత్సవాలు

గుంటూరు, డిసెంబరు

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రజతోత్సవాలు 1978 లో జరుగుతాయి.

శ్రీ కె. యస్. సుబ్బయ్య నిర్వహణ అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం నిర్ణయం తీసుకుంది.

తమ పదవీకాలంలో అంధ్ర క్రికెటర్లకు సుబ్బయ్య నిర్వహించిన గోల్డ్ మెడల్ ప్రదానాన్ని పునరుద్ధరించాలని కూడా సమావేశం నిర్ణయించింది.

20 సంవత్సరాల లోపు వయస్సు గల బాలుర జట్లను కర్నూలు, తమిళనాడు, హైదరాబాదులలో మార్చిడి చేసుకోవాలని కూడా సమావేశం నిర్ణయించింది. ఉత్తమ ఆంధ్ర క్రికెటర్‌ను నిర్ణయించడానికి శ్రీ ఎస్. మస్తాన్‌రావు ఛాలెంజ్‌గా ముగ్గురితో ఒక కమిటీనికూడా నియమించడం జరిగింది.

అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ కె. ఎస్. సుబ్బయ్య నిర్వాహకులు, కార్యదర్శిగా పి. ఎస్. వెంకటేశ్వరరావును, కోశాధికారిగా శ్రీ ఎస్. వి. రామిరెడ్డిని, పరిపాలన అయిదుగురు ఉపాధ్యక్షులుగా, ముగ్గురిని జాయింట్ కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

స్పెషల్ పోలీస్ 5 వ బెటాలియన్ వార్షిక క్రీడోత్సవాలు

విజయనగరంలో ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఏడవ వార్షిక క్రీడోత్సవా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ పరిశ్రమల శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం
ఎన్. ఎస్. కెనాల్స్ డివిజన్ నెం. 2,
కురిచేడు-దర్శి తాలూకా ప్రకాశం జిల్లా

పై ఆఫీసునుండి విడుదలకు టెండరు నోటీసు నెం. 7/16-77 లోని పనులకు గాను టెండర్లు ఈ క్రింద తెల్పిన విధముగా వాయిదా వేయబడినవి.

1.	టెండరు ఫారములకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు చివర తేదీ	10.12.76
2.	టెండరు ఫారములు ఇచ్చువాలము	13.12.76 మరియు 14.12.76
3.	టెండర్లు తీసుకొను చివర తేదీ	16-12-76 తేదీన సాయంత్రం 4.0 గంటలవరకు

టెండరు నోటీసులోని మిగతా నిబంధనలలో మార్పులేదు.

తేదీ : 28-11-76 (సం) ఎస్. శేషయ్య
స్థలం : కురిచేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

ముచ్చటయిన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్

కమిషనర్ వారి కార్యాలయం
దేవాదాయశాఖ, హైదరాబాద్

ఆర్. సి. నెం. సి 5/61125/76 తేదీ 20-11-76

ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూ దేవాదాయ సంస్థల చట్టం 1966 సెక్షన్ 74 (1) మరియు

నోటీసు

విషయం : (1) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ అంజన్నస్వామి దేవాలయం, వంగోలు (వి) దామర్లలంకా, గుంటూరుజిల్లా. 6-9-76 వ తేదీన చేసిన ప్రతిపాదన.

(2) అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయశాఖ గుంటూరు 16-9-76వ తేదీన పంపిన ఎస్. డి. ది. ఎస్. నెం. ఎ 2/14391/76

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ అంజన్నస్వామి దేవాలయం, వంగోలు గ్రామం, బాపట్ల తాలూకా, గుంటూరుజిల్లావారు యిందులో జతపరిచిన షెడ్యూలునందు వివరంగానేర్కొనబడిన ఎ. 15.14 సెం. కొలతగలభూమిని విక్రయించేందుకు అనుమతికోరుతూపంపిన దస్తు పెట్టుకున్నందున యిందులోఅన్న క్షేత్రలవారు తమసలహాలను, అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి 30.12.76 నాటికి లేదా అంతకు ముందు చేరునట్లు పంపుకోవచ్చునని యిందు మూలంగా తెలియజేయబడినది.

ఈ విషయంలో కమిషనర్ గారిచే నియమింపబడ్డ, హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో 5.1.77 మధ్యాహ్నం 2 గంటలకు విచారణ జరుపబడును.

అభ్యంతరాలు సంపూర్ణమైన వారు గైరు హాజరయిన యెడల పక్షపాతంగా నిర్ణయించబడును.

షెడ్యూలు

(ఎ) ప్రతిపాదించబడిన లావాదేవీ స్వభావం : బహిరంగ వేలంలో భూమి అమ్మకం.

(బి) సరే: నంబరు, విస్తీర్ణం, వాస్తవెంబరు, హద్దులెంబరు (మునసిపాలిటీ పరిధిలో ఈ స్థిరాస్తిపున్న సందర్భాలలో) వగైరా వివరాలతో ప్రతిపాదించబడిన లావాదేవీకి సంబంధించిన ఆస్తులపై సరియైన సమాచారం.

గ్రామం	టి. నెం.	విస్తీర్ణం ఎ. సెం.	సరిహద్దులు
వంగోలు	480	0-31	తూర్పు : పోరంబోకు భూమి
	540	5-73	పడమర: తుమ్మాటి పీరమయ్య, చొంగిరెడ్డి జయరామిరెడ్డి
		15-04	దక్షిణం : డొక్క దాస్కురావు
			ఉత్తరం : హైవేరోడ్

(సి) ప్రతిపాదించబడిన విక్రయానికి సంబంధించిన ఆస్తులపై భూమిశిస్తు, సెస్సు క్విట్‌రెంట్, గ్రౌండ్ ఫ్రావర్టీటాక్స్ వగైరాలతో కలుపుకొని బదింపు చేయబడిన రెవెన్యూ : రు. 61.16.

(డి) ప్రతిపాదించబడిన విక్రయానికి సంబంధించిన ఆస్తులపై ఎలాంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు.

(ఇ) అమ్మబడబోయే దానిపై ఉజ్జాయింపు విలువ : 1 యు. రు. 8,000 (కమిషనరుగారి పుస్తకాల మేరకు)

(సం.) జి. టి. నాయుడు
పి. ఎ. (జి) టు కమిషనర్.

ప్రకటన

బారిగా సన్‌మైకా, ప్లైవుడ్స్ కావలసిన వారు తమ అవసరము తెలుపవలెను.

నవరంగ్ ఇంజస్ట్రీస్, నవరంగ్ టాకీస్ పక్క, విజయవాడ-2 ఫోన్ నెం. 74919.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

సేల్ నోటిఫికేషన్

కాకినాడ పారెస్టు డివిజన్‌లోని మూడికొండ, గోకవరం, రంపచోడవరం, ఏలేశ్వరం, మరియు అడ్డతీగల రేంజిలలో గల వేడి ఆకులు తమకిమొక్క బహిరంగ వేలము కాకినాడజిల్లా అటవీశాఖాధికారివారిచేగాని వారియొక్క అనుమతిపొందిన మరియు కరిచేగాని తేది 15-12-76 ఉదయం గం 11-00 ల నుండి కాకినాడజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము ఆవరణలో బహిరంగముగా వేలము చేయబడును.

వేలము నిబంధనలయొక్క వివరము అను కాకినాడజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము నుండి స్వయముగాగాని వ్రాతపూర్వకముగాగాని పొందవచ్చును.

ఎమ్. కె. /పసాద్,
జిల్లా అటవీశాఖాధికారి.

DIPR /1977/76

తణుకు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 33/76-A2
తేది 30-11-76

పశ్చిమ గోదావరిజిల్లా తణుకుగ్రామపంచాయతీవారియొక్క సుమారు 1,10,000/- లు విలువగల రోడ్లు, డ్రెయినులు వగైరా పనులు చేయుటకు యీ పంచాయతీ మరియు జిల్లా పరిషత్ రిజిష్టరు కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు తి. 13-12-1976 వ తేదీ సాయంత్రం గం. 4-00 ల వరకు యీ పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందిన మరి యొకరిచేగాని తీసుకొనబడి, అ దేరోజు సాయంత్రం గం. 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. అందున మొత్తము ఎటువంటి లోపాలు లేకుండా చెల్లించి పనిని పరిపూర్ణ టెండర్లు జరపగల పనులను. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

(సం) యస్. జగన్నాథరావు,
స్పెషల్ ఆఫీసరు
తణుకు గ్రామపంచాయతీ

కట్టుబానిస వ్యవస్థ

[1 వ పేజీ తరువాయి]

డబ్బు మిగుల్చుకోవాలి.

ఇదే కనీసం రు.10కి తక్కువపుండదు. అ మొత్తం కట్టాలంటే రెండూ తనేగా అప్పుకోవలసిందే. ఈ పనివల్ల ఆదాయము రు. 50-60 మధ్య వుంటుంది.

దుస్తులు శుద్ధిచేయడం, దెప్పులు, కుట్టడం వారి ఇతర జీవనోపాధి. దీనివల్ల సి 50 రూపాయలు వరకూ వస్తుంది - అంటే అన్ని రకాల ఆదాయాలూ కలుపుకుంటే సంవత్సరాదాయం రు. 420 మాత్రమే - నాలు గుబిడ్డలు కనీసం ముగ్గురూ అనుకుంటే సారీ నా తలసరి ఆదాయం రు. 77.33 లేదా రోజుకు 20 పైసలు అని ఆ నివేదిక నిర్ధారించింది.

వడ్డీవ్యాపారుల చేతిలో

వడ్డీ వ్యాపారులవద్ద తీసుకున్న ధనం సహజంగానే పూర్తిస్థాయిలోనైనా తిరిగి సెంటా ఇస్తేరాన్ని కోల్పోవడానికే దారి తీస్తుంది. ఈ గ్రామానికి చెందిన 60హరిజన కుటుంబాలకు కలిసి 70-80 ఎకరాలు వుండేది. దాన్ని వడ్డీవ్యాపారులుహరించే క్రమం 1972 కు పూర్తి అయింది. ఇక తప్పేదేముంది. పొట్ట కూటి కోసం ఋణం ఉపయోగించడంలో ప్రదేశాలు. ఎవరు ఎక్కువ అప్పు ఇస్తే వారికి కట్టుబడి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి వారికి చేయడమే.

ఆ నివేదిక కొన్ని నిర్దిష్ట ఉదాహరణలు పేర్కొన్నది. 40 సంవత్సరాలు వయస్కుడైన యామగిరి వెంకటస్వామి అనే అతను తన పెళ్ళికి రు. 500 అప్పు తీసుకొని 1970 లో 5 సంవత్సరాల కలుదానివత్వానికి అంగీకరించాడు. 1975 కే అది తీరింది. మరి చేసు తీరనోపాని లేదు. మళ్ళీ సప్లంట్ తండ్రిపద్ద రు.270 అప్పుతీసుకొని 2 సంవత్సరాలు వాకిట ఒప్పందంపై 1976 శివరాత్రి రోజున పనిలో చేరాడు. చేసుపని పనిలోకి వెళ్లాలి. రాత్రి 8 గంటలదాకా పని చేయాలి. నిత్యం రెండుపూట్ల సంగటి కోసం సంవత్సరం పొడవునా, తన అప్పు తీరే సరకు వాకిట చేయవలసించేనని ఆ నివేదిక పేర్కొంది.

డోపిడీ రేటు

డోపిడీ రేటును ఆ నివేదిక ఇలా అంచనా వేసింది. వాలిపా వడ్డీ రేటు 24 శాతం అనుకుందాం. అతను రెండు సంవత్సరాలు చివర రు. 405 చెల్లించాలి. తన యజమానికో చేయుచున్న రుణ ఒప్పందం సవారం, అతను అదనపుపులేకుండా 770 రోజులు పని చేయాలి. ఈ ప్రాంతంలో కనీస వేతనం రోజుకు రు. 4.50. ఈ వేతనం ప్రకారమైతే అతను ఇదే కాలానికి రు. 3285 సంపాదించాలి. అంటే అతను రు. 2880 లు దోపిడీ చేయబడుతున్నాడు. యజమాని అదిలో రు. 270 ఇస్తే, ఆ కార్మికుని శ్రమమీద రు. 2880 లాభం పొందుతున్నాడన్న మాట. వెంకటస్వామి పేరకం, అతను యజమాని లాభం లెక్క ఇదన్న మాట.

ఆ నివేదిక ఇంకా ఇలా తెలిపింది: మామూలుగా ఆదారం ఇలా వుంది. రు.100కు మించని ఋణానికి సంవత్సరం వాకిటి; ప్రతి అదనపు రు. 100 కు అదనంగా సంవత్సరం అన్న దామాషాప్రకారం నిర్ణయించిన బయటుంది. మిగిలిన జరిగి అతను మధ్యలో పనిమానివేస్తే, మళ్ళీ కొత్తగా మొదలెట్టి పూర్తిచేయాలి.

ఇంకా విచిత్రమేమంటే గ్రామంలో శాంతి, భద్రతల రక్షణకు పరిగణించబడేవారి దీన్ని అమలు జరుపుతున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఆ గ్రామ ముఖ్యుడు ముగ్గురుకట్టుదానిసలున్నారని, ఇతనిలాగన్నా కనీసంగా అయన దీన్ని అమలు జరుపుతున్నారని ఆ నివేదిక ఉదహరించింది.

రాష్ట్రం రాష్ట్రానికి రూపం మారినా దోపిడీ పద్ధతి మాత్రం ఒక్కటే.

న్యాయమూర్తి లంబా మృతిపై దర్యాప్తు కమిషన్ నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 1

పంజాబ్, హరియానా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. ఎస్. లంబా మృతికి దారి తీసిన పరిస్థితిని చారణ జరుపుటకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్‌కు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. దెశాండె చైర్మన్‌గాను, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ డా॥ పి. పి. గోయల్ సభ్యులుగాను నియమించబడ్డారు.

న్యాయమూర్తి శ్రీలంబాను నవంబర్ 19న గార్డ్ ఫ్రెండ్ చికిత్స నిమిత్తం చండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యాసంస్థలో అడ్మిషన్ జరిగింది. అయితే ఆయన నవంబర్ 26 న మృతి చెందాడు.

ఆయనకు జరిగిన చికిత్స, మృతికి దారి తీసిన కారణాలు దర్యాప్తు జరపడానికి ప్రభుత్వం ఈ కమిషన్‌ను నియమించడం జరిగింది. పత్రికా జనవరి 31 లోపల కమిషన్ నివేదికను అందజేయాల్సి వుంది.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 1

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 30-11-76 నాటి టోకు ధరలు (క్వింటాళ్లకు పంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	పమూరి-అమ్మకపు	
విజయవాడ	110-67	100-00

బియ్యం

విజయవాడ	188-00	178-00

అపరాలు

	కందులు-మినుములు	
విజయవాడ	180-00	237-00
రాజమండ్రి	—	—
గుంటూరు	175-00	250-00
	పెసలు	శనగలు
విజయవాడ	150-00	150-00
రాజమండ్రి	—	—
గుంటూరు	140 00	135-00

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	730-00
నంద్యాల	316-25	700-00

బెల్లం

	1వ రకం	2వ రకం
ఆనకాపల్లి	—	—
తాడేపల్లిగూడెం	—	—
కడప	—	—

ధనియాలు

విజయవాడ	850-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	400-00	395-50

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	600-00	475-00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	460-00	410-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	900-00	1000-0
పాలకొల్లు	700-00	850-00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములకు	583-00
వెండి స్పాట్ (కేజీ)	1210-00

రేడియో

శుక్రవారం - డిసెంబరు 3
శక 1898 క్రో॥ మార్గశిర 12

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 పండేమాతరం, సుప్రభాతము; కార్యక్రమ వివరణ 6.1 భక్తిరంజని: 6.40 సుభాషితాలు 6.45 సోలో పాటలు, 6.55 వార్తలు, 7.15 గాంధీమార్గం: 7.30 చిత్రసీమ-నిర్మలాంతి పనిషి, ఉలసి, అభిమానపంతులు, అదృష్ట పంతులు, ప్రేమనగర్, అనురాగం, బాక్సింగ్ యుద్ధం, బ్రతుకుబాట; 8.30 కె. శాంత - గానం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రాథమిక పాఠశాలలకు - పిల్లల నాటకం కథానిక: 12.20 హిందీ పాఠం, 12.40 కార్మికుల కార్యక్రమం. 1.00 చిత్రసీమ - కలిసిన మనసులు, మనుషులు - మనుషులు, రిక్త సంబంధం, పెళ్ళి కానుక, జాత - మనసులు, జయభేరి; 1.20 పాట - పంచు; 1.30 తదుపరి పాటలు; 2.10 ఉన్నత పాఠశాలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (విజయవాడనుండి) 5.45 సంగీత సుధ - ఎ. కె. సి. నడరాజన్ - క్లారినెట్; 6.05 మందారమాల - మంచిమాట - వి. సత్యనారాయణచే ఉగ్గడత; 7.45 ఈనాటి కవితలు; 8.00 మీకు కావలసిన పాటలు; 8.30 కర్నాటక సంగీత శిక్షణ, ఎమ్. వీరభద్రమూర్తి; 9.40 లలిత సంగీతం - ఆర్. హనుమంతరావుచే 10.00 బ్రహ్మ భూషణ్ లాల్‌కార్బా. గిటార్; 11.00 సులోచనా యజుర్వేది - గానం: 12.00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 పండేమాతరం, సుప్రభాతము, ప్రసారం [illegible] దేశభక్తిగీతం: 6.15 భక్తిరంజని: 6.4 భక్తిముక్తావళి, 6.00 పాటలు [illegible], 7.15 గాంధీమార్గం; 7.30 చైతన్యరథం: 7.45 చిత్రతరంగిణి: 8.30 పిల్లారి మల్లిరావు - వేణువు; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 పిల్లారి మల్లిరావు - వేణువు; 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రతరంగిణి: 1.20 పండే పంచులు, 1.30 తుమ్రీ మంజరి: 2.10 ఉన్నత పాఠశాలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (సీనియర్లకు): 5.45 టి. చౌడయ్య - వయొలిన్; 6.05 కబుర్లు; 6.30 యువవాణి, 7.15 పంట సీమలు, 8.00 పల్లె సీమలలో ఆకాశవాణి; 8.15 పొన్నా - పొగడ; 8.30 వాద్య బృందం: 9.15 స్పాట్ లైట్; 9.30 డి. కె. పట్టమ్మాళ్ - గానం; 10.00 బ్రహ్మ భూషణ్ లాల్‌కార్బా - గిటార్; 11.00 సులోచనా యజుర్వేది - గానం: 12.00 ప్రసార సమాప్తి.

రు.10,000లు విలువగలబహుమతులుగెలవండి! (ఉచితఎంట్రీ)

రు. 10,000 లు విలువగల టెలివిజన్, స్కూటర్, ట్రాన్సిస్టర్స్, పౌనర్ దీపెలు, వాచి, రేడియో మొదలగు బహుమతులు ఉచిత కంపెనీద్వారా గెలవండి. ఇవి పాప్యులారిటీ కోసమే.

ప్రశ్న : ఈ వారి గళ్ళను 13 (పదమూడు) నుండి 21 (ఇరవయొక్కటి) వరకు అంతెలు ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 31 (నీటిని ఒకటే) వచ్చునట్లు పూర్తి చేయాలి. ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ముగింపు తేదీ: 18-12-76. తెరచు తేదీ: 20-12-76.

సమాధానం : మీ సమాధానం సాదాలాగితంపై ఇంగ్లీషు లేక హిందీలో పంపండి. పూర్తి చిరునామా పిన్‌కోడ్‌తో సహా వ్రాయండి. ఒకకుటుంబంనుండి ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. ఒక్కొక్క పోటీదారు నిబంధనల ప్రకారం బహుమతులు పొందగలరు. ప్రమోషన్ల నిర్ణయమే చివరది. లీగల్‌గా బైండుకాదగినది. మొదటబేసిన ఎంట్రీకి రు. 100/- ఇవ్వబడుతుంది. ఉచిత పలితాలకు అడగండి.

The Advertisement Manager,
TOKYO ENTERPRISE
F-17, Laxmi Nagar, DELHI-110051

నాడే బాలాజి గ్రూప్‌లో చేరండి
త్వరపడండి! సభ్యత్వం చాలా పరిమితం!!
మొదటినెలలో రూ.23 మరియు 21 నెలవరకు రూ.19 మరియు 23-వ నెలలో రూ.10 చెల్లించవలెను
అధిక వివరములకు దెగిరులో ఉన్న ఆంధ్రా బ్యాంకు శాఖాలో లేక గుజరాత్ సేవింగ్స్ శాఖా లేక ఏజంటుల విచారించండి
గెలు పొందపోయిన సభ్యులకు సేవింగ్స్ మరియు రూ.200 బోనసుతో ఇవ్వబడును
భారత దేశమందు గుజరాత్ సేవింగ్స్ శాఖలున్నవి.

PAISE 50 GS



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57